**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:271 | ఆదివారం మే 03, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 200 కన్నా ఎక్కువ సీట్లు గెలుస్తాం: మమతా బెనర్జీ



భాజపా ఎన్ని కుట్రలు చేసినా ఎన్నికల్లో విజయం సాధించేది తమ పార్టీనే అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విశ్వాసం వ్యక్తం చేశారు. 200లకు పైగా సీట్లు గెలిచి, రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికి తప్పుడు ఎగ్జిట్ పోల్స్‌ను సృష్టించారని ఆరోపించారు. 2021, 2024లోనూ భాజపా ఇదే విధంగా చేసిందని.. ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీ ఉపయోగిస్తున్నారని అన్నారు. వర్చువల్‌గా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ..మమత ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారాలు, పోలింగ్ సమయంలో పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.
ఎన్నికల సమయంలో బెంగాల్‌లో మోహరించిన కేంద్ర బలగాలు టీఎంసీ కార్యకర్తలతో క్రూరంగా ప్రవర్తించారని..ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. మే 4న నిర్వహించే ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ఆ రోజున అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు, పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని

2లో..

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు



**జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం**
**ఉద్యోగ సంఘాలతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి**

వంద రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ. 6వేల కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతలు ఉద్యోగులే నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం మరోమారు భరోసా ఇచ్చారు. ఈ మేరకు సంఘాల నాయకులతోశనివారం సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు.

2లో..

## ఇరాన్ ప్రతిపాదనలు నచ్చలేదు

**మరోమారు మెలిక పెట్టిన ట్రంప్**



2లో..



## డిప్యూటీ సీఎం పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పవన్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. డిప్యూటీ సీఎంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌పై వేటు



2లో..

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్.. జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు క్లోజ్!

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-యూజీ పరీక్షకు సర్వం సిద్ధమైంది. దేశ వ్యాప్తంగా ఆదివారం (మే 3న) జరగనున్న ఈ పరీక్షకు ఎన్‌టీఏ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పరీక్ష నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పరీక్షా కేంద్రాల వద్ద ఆదివారం ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు బీఎన్ఎస్ఎస్‌లోని 163 సెక్షన్



2లో..

## స్వచ్ఛరథాలపై నాని వీడియో.. థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

- స్వచ్ఛరథాలు గ్రామాల్లో పారిశుద్ధ్యానికి విప్లవాత్మక మార్పు
- చెత్త నుంచి సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం
- హీరో నాని అవగాహన వీడియోపై పవన్ కల్యాణ్ ధన్యవాదాలు
- ఏప్రిల్‌లో 19 లక్షల కేజీల పొడి చెత్త సేకరణ
- రూ. 3.32 కోట్ల నిత్యావసరాల పంపిణీ
- చెత్తకు బదులుగా పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ
- ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెరిగిందని ప్రశంస
- స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంతో స్వచ్ఛరథాల ప్రారంభం



అమరావతి: గ్రామాల్లో స్వచ్ఛరథాలు విప్లవాత్మక మార్పు తెస్తున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి అనే యజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యం చేశామని గుర్తుచేసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను స్వచ్ఛరథాలు సులభతరం చేశాయన్నారు. స్వచ్ఛ రథాలపై ప్రజల్లో అవగాహన కోసం తన వంతు సాయం చేసిన హీరో నానికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

2లో..

## సింగపూర్‌కి ప్రభుత్వ ఉపాధ్యాయులు..

**మంత్రి లోకేశ్ హర్షం**



2లో..

- ఆంధ్రప్రదేశ్ నుంచి 37 మంది ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులు సింగపూర్ పర్యటన
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో 5 రోజుల ప్రత్యేక శిక్షణ
- ఆధునిక బోధన పద్ధతులు, విద్యార్థి కేంద్రిత విధానాలపై అవగాహన
- విమర్శనాత్మక ఆలోచన, పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో శిక్షణ

## సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

**వేధింపులకు గురిచేయడం సరికాదు**
**ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం హితవు**



2లో..

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

**ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు**

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి.



2లో..

## అమెరికాలోనే ఇంధన ధరల మోత

**సర్వీసులను నిలిపివేసిన స్పిరిటి ఎయిర్‌లైన్స్ సంస్థ**

ఇంధన ధరల పెరుగుదలతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా విమానయాన సంస్థ స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ ఫ్లైట్ సర్వీసులు అన్నిటినీ రద్దు చేశామని తాజాగా ప్రకటించింది. త్వరలో అన్ని కార్యకలాపాలకు ఫుల్ స్టాప్ పెడతామని శనివారం ప్రకటించింది. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్నామని,

2లో..

## చిన్నారి రక్షితకు అండగా శ్రీనివాస్ గౌడ్ సహాయం



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 02**
వినాయక నగర్‌లో జరిగిన దుర్ఘటనలో ఆరు సంవత్సరాల బాలిక రక్షిత ఫస్ట్ ఫ్లోర్ బాల్కనీ నుంచి జారి కింద పడిపోయింది. ప్రస్తుతం ఆమె తిరుమలగిరిలోని నీరో హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతోంది. బాలిక ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని స్థానికులు, స్నేహితులు కోరుకుంటున్నారు. ఈ ఘటన నేపథ్యంలో, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని భావించిన హ్యాండ్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ బోడిగం శ్రీనివాస్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారి త్వరగా కోలుకోవాలని, అవసరమైతే మరింత సహాయం అందించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే సమాజంలోని ఇతరులు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.

## అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించిన మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి భారతరత్న ఇచ్చి సత్కరించండి.

ప్రధాని శ్రీ మోదిగారికి ఎన్టీఆర్ అభిమాన సంఘాల విజ్ఞప్తి.




**జనసముద్రం న్యూస్ మే 2 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**
ఆదర్శ పుణ్య దంపతులు స్వర్గీయ బసవతారకం భారత ప్రజా రత్న నందమూరి తారక రామారావు గారి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా
స్వర్గీయ ఎన్టీఆర్ దంపతులకు కోట్లాదిమంది అన్నగారి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.
అన్నగారి దంపతులకు జోహార్లు సమర్పిస్తున్నారు.
ఈ సందర్భంగా కోట్లాదిమంది ప్రజల సేవలో పాల్గొని దేశ రాజకీయాలలో సంచలనాలు సృష్టించిన ప్రజా నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ ఎన్టీ రామారావు గారికి భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన ,,భారతరత్న,, ఇచ్చి సత్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్టీఆర్ అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘాల అధ్యక్షులు రామావర్పుల. రవికుమార్ తెలియజేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి అయిన మే 28వ తేదీన స్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారతరత్న ప్రకటించాలని అభిమానులు కోరుతున్నారు.

## ఎల్కతుర్తి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు

అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు ఎస్సై నరసింహారావు



**ఎల్కతుర్తి, మే 02(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో కలిసి దండేపల్లి గ్రామ శివారులోని వాగు ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కందుగుల గ్రామానికి చెందిన కొత్వాల రాజుపై కేసు నమోదు చేశారు. అలాగే, కోతుల నడుమ గ్రామ పరిసరాల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మరో ట్రాక్టర్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో కోతుల నడుమ గ్రామానికి చెందిన గండికోట వెంకటయ్యపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది అఖిల్ పాల్గొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు.

# సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి
కిందిస్థాయి ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎ÷-లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

# గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని అన్నారు. తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు, విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

## అమెరికాలోనే ఇంధన ధరల మోత

**సర్వీసులను నిలిపివేసిన స్పిరిటి ఎయిర్‌లైన్స్ సంస్థ**

ఇంధన ధరల పెరుగుదలతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా విమానయాన సంస్థ స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ ఫ్లైట్ సర్వీసులు అన్నిటినీ రద్దు చేశామని తాజగా ప్రకటించింది. త్వరలో అన్ని కార్యకలాపాలకు ఫుల్ స్టాప్ పెడతామని శనివారం ప్రకటించింది. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్నామని, ఇంధన ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో మరోదారి లేక ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ వెల్లడించింది. 'అన్ని స్పిరిట్ ఎయిర్‌లైన్స్ సర్వీసులను రద్దు చేశాము. మా ప్రయాణికులు ఎయిర్‌పోర్టులకు వెళ్లవద్దని సూచిస్తున్నాము' అని ఎయిర్‌లైన్స్ మాతృసంస్థ స్పిరిట్ ఏవియేషన్ హోల్డింగ్స్ ఒక ప్రకటనలో తెలిపింది. కస్టమర్ సర్వీస్ అందుబాటులో లేదని కూడా సంస్థ వెబ్‌సైట్‌లో నోటీసు కనిపించింది. అయితే,
ఇప్పటికే టికెట్లు కొన్న వారికి డబ్బుల రీఫండ్ పక్రియను త్వరలో ప్రారంభిస్తామని కూడా సంస్థ తెలిపింది. ఇక స్పిరిట్ ఎయిర్‌లైన్స్ కార్యకలాపాల నిలిపివేతపై కంపెనీ అధ్యక్షుడు, సీఈఓ డేవ్ డేవిస్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న సంస్థ పునర్వ్యవస్థీకరణ ఎ÷-లాన్‌పై బాండ్ హోల్డర్స్‌తో మార్చి నెలలో అంగీకారం కుదిరిరిందన్నారు. అయితే, అకస్మాత్తుగా విమాన ఇంధన ధరలు పెరగడంతో పరిస్థితి చేయిదాటి పోయిందని అన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానిక కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి
జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులనూ ఉద్యోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన



వేసుకుని పని చేశారని ప్రశంసించారు. వారి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీకునే జీతాలు అందేలా చర్యలు చేపట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలనూ ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ఆయన చెప్పుకొచ్చారు. 'ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది' అంటూ సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు.

# ఇరాన్ ప్రతిపాదనలు నచ్చలేదు

మొదటిపేజీ తరువాయి
పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ శాంతి చర్చల విషయంలో మాత్రం పూర్తి స్పష్టత రావడం లేదు. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం విషయంలో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాకిస్థాన్ ద్వారా ఇరాన్ పంపించిన ప్రతిపాదన తనకు నచ్చలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. 'ఇరాన్ ప్రతిపాదన అంగీకరించదగిన స్థాయిలో లేదు. ఒప్పందం సాధ్యమవుతుందో లేదో చెప్పడం కష్టం' అని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. దీంతో ఇరాన్-అమెరికా మధ్య చర్చలు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నట్టు అర్థమవుతోంది. తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయాలని, నౌకా దిగ్బంధనం తొలగించాలని ఇరాన్ అడుగుతోంది. అలాగే అణు కార్యక్రమం గురించి ఇప్పటికప్పుడు ఒక ఒప్పందానికి రాకూడదని భావిస్తోంది. అయితే అమెరికా మాత్రం తమ డిమాండ్లను నెరవేరిస్తేనే చర్చలపై ముందుకు వెళ్లాలని అనుకుంటోంది అణు కార్యక్రమం విషయంలో పూర్తి స్పష్టత కావాలని, అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని , అప్పటివరకు నౌకా దిగ్బంధన కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు అనిశ్చితిలో పడ్డాయి. 'ఒప్పందం కుదరకపోతే ఇతర మార్గాలను కూడా పరిశీలించాల్సి వస్తుంది' అని ట్రంప్ తాజాగా
హెచ్చరించారు. సైనిక చర్యలకు దిగే అవకాశాలున్నాయని సంకేతాలు ఇచ్చారు.

# సింగపూర్‌కి ప్రభుత్వ ఉపాధ్యాయులు..

మొదటిపేజీ తరువాయి
అమరావతి: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్ శిక్షణలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులు 37 మంది సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. అక్కడ 5 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఆధునిక బోధన పద్ధతులు, విమర్శనాత్మక ఆలోచన, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలపై లోతైన అవగాహన పొందనున్నారని మంత్రి వివరించారు. పాఠ్య ప్రణాళిక రూపకల్పన నుంచి పాఠశాలల్లో ప్రత్యక్ష అనుభవం వరకు ప్రపంచ స్థాయి ఉత్తమ విధానాలను నేర్చుకుని, వాటిని తిరిగి మన ప్రభుత్వ పాఠశాలల తరగతుల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితే, తరగతి గది రూపాంతరం చెందుతుందనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌పై వేటు

మొదటిపేజీ తరువాయి
అమరావతి: విజయవాడలోని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో లైంగిక వేధింపుల వ్యవహారంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఘటనపై విచారణ అనంతరం ప్రొఫెసర్ దేవదత్ మౌళీనాయక్, ల్యాబ్ టెక్నీషియన్ సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేసింది. విద్యార్థినుల ఫిర్యాదుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్, మరో అధ్యాపకురాలిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆయుష్ విభాగం కమిషనర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఈ ఘటనలో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్.. జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు క్లోజ్!

మొదటిపేజీ తరువాయి
(గతంలో 144 సెక్షన్) అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ పబ్లిక్ నోటీసును విడుదల చేశారు. పరీక్షా కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ మంది గుమిగూడటం నిషిద్ధమని నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే, పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసి ఉంటాయని తెలిపారు. ఈ పరీక్ష సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఎన్‌టీఏ కీలక అడ్వైజరీ**
వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు దాదాపు 22.79లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే ఈ పరీక్ష కోసం విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని ఇప్పటికే ఎన్‌టీఏ అధికారులు సూచించారు. మధ్యాహ్నం 1.30గంటలు దాటితే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేస్తారని తెలిపారు. అలాగే, ఆదివారం పలు చోట్ల వర్షం కురిసే అవకాశం ఉన్నందున తదనుగుణంగా విద్యార్థులు ఏర్పాట్లు చేసుకోవాలంటూ ఎన్‌టీఏ శనివారం ఓ అడ్వైజరీ జారీ చేసింది. అడ్మిట్ కార్డు, ఫొటో గ్రాఫ్‌లు తడిసిపోకుండా ఉండేందుకు ట్రాన్స్‌పరెంట్ పౌచ్‌లను వాడాలని సూచించింది. వాతావరణం, ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రం వద్ద గేటు మూసివేయడానికి ముందే చేరుకొనేలా ప్లాన్ చేసుకోవాలని తెలిపింది. విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే 011-40759000/011-69227700 నంబర్లకు కాల్ చేయడం లేదా అవవ్బస్త్ర2026ఏత్ఖు.ఖఎ.అఅకు మెయిల్ చేయడం ద్వారా తమను సంప్రదించవచ్చని పేర్కొంది.

## స్వచ్ఛరథాలపై నాని వీడియో.. థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి
ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో 19 లక్షల కేజీల పొడి చెత్త కొనుగోలు చేశామని వెల్లడించారు. రూ. 3.32 కోట్ల విలువ గల నిత్యావసరాలను ప్రజలకు అందించామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య ఉద్యమం పట్ల ప్రజల్లో అవగాహనకు ఇదే నిదర్శనమని కొనియడారు. పొడి చెత్తకు బదులుగా



పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు ఇవ్వడం సత్ఫలితాలను ఇస్తున్నాయని హర్షం వ్యక్తంచేశారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించే క్రమంలోనే 'స్వచ్ఛ రథాలు' ప్రారంభించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది ప్రభుత్వం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఉబ్బనపల్లి ప్రసాద్ మే:02**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి పోషకాహారం క్రీడలు నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు ఆధునిక తరగతి గదులు సైన్స్ కంప్యూటర్ ల్యాబ్‌లు గ్రంథాలయం క్రీడా మైదానాలు హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు



ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు విద్య ఆరోగ్యం క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు ప్రజలకు అవసరమైన మౌలిక



వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు యంగ్ ఇండియా పాఠశాల రహదారి క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య రవాణా క్రీడా రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా జిల్లాలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు ఈ పాఠశాలలో సుమారు 2,000 నుండి 2,500 మంది విద్యార్థులు ఒకేచోట విద్యనభ్యసించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమాలలో ఎస్పి రోహిత్ రాజు ఐటీడీఏ పీవో రాహుల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జన ఆగ్రహ సభ జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

- ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- మే 10న పరేడ్ గ్రౌండ్స్ సికింద్రాబాద్ జన ఆగ్రహ సభ
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావు

**ఎల్కతుర్తి, మే 02 (జనసముద్రం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ లో మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న జన ఆగ్రహ సభకు జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ను తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు నియమించారు. ఈ నియామకం నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సికింద్రాబాద్లో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు సమాచారం. ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ భారీగా జన సమీకరణపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన



రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం పెంచుతూ జన ఆగ్రహ సభను ఘనవిజయంగా మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఈ సభకు జిల్లాలోని ప్రతి మండలం నుంచి భారీగా ప్రజలను తరలించే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని, పార్టీ బలోపేతానికి ఈ సభ వేదిక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 3**

కూకట్పల్లి శంషిగూడ డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా పాల్గొని రిబన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ వేసవిలో సామాన్య ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎండలకు ఇబ్బంది పడకుండా తమ యొక్క దాహాన్ని తీర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలందరికి సూచించారు. ఎండలు మండుతున్న తరుణంలో రోడ్డుమీద వెళ్లే పాదచారులకు, వాహనదారులకు ఉపయోగపడేలా చలివేంద్రాన్ని



ఏర్పాటు చేసిన ఆదర్శ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకట్ నాయక్, శివానంద్, వెంకటరమణ, రాజేంద్ర, మురళి, సురేష్, రమేష్, మోహన్, జనార్దన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి,

- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 2 2026:**

మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఎం ఎం గార్డెన్స్ లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్ అవగాహన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తు నష్టాలను తెలుసుకొని సరైన మార్గంలో మంచి విద్యను



అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చట్టపరమైన పరిణామాలు, సామాజిక ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను



ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు గుర్తించినట్లయితే వారి సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయం అందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, సమాజంలో సన్మార్గాలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం జరిగినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని తెలిపారు. అనంతరం డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరించే గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాల భద్రతకు 24/7 ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించిన షీ టీం

**మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ జిల్లా ఎస్పి డా. పి. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ షీ టీం కేసముద్రం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో “ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు షీ టీం మహిళల భద్రత గురించి ఈ క్రింది గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అవి

ఉప్పరపల్లి గ్రామం

బిచ్చ తండా

సప్పిడి గుట్ట తండా (అమీనాపురం)

గ్రామాల యందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న మహిళా కూలీల భద్రతను దృష్టిలో ఉంచుకుని షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మరియు వారి సిబ్బంది మాట్లాడుతూ:–బహిరంగ ప్రదేశాలలో మహిళల భద్రత, అలాగే పని ప్రదేశాలలో జరిగే దోపిడీ, వేధింపులు, మోసపూరిత చర్యల గురించి వివరించారు.

షీ టీం ఎస్సై మహిళలకు వ్యక్తిగత భద్రతా చర్యలు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, మరియు పోలీస్ సహాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళలు తమ హక్కులను తెలుసుకొని,



ఎటువంటి వేధింపులు ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మహిళలకు డయల్ 100/112, మహబూబాబాద్ షీ టీం నెంబర్: 8712656935 మరియు ఇతర అత్యవసర సేవలు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్1930 గురించి వివరాలు తెలియజేశారు. గ్రామ స్థాయిలో సమిష్టి సహకారంతో భద్రతా వాతావరణాన్ని సృష్టించుకోవాలని, మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్, వార్డు సభ్యులు మరియు 550 మంది ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వర్కర్స్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నందు షీ టీం ఏఎస్ఐ సుధాకర్ అరుణ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఎస్పీ రోహిత్ రాజు

- పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 దీచీూ అమలులో ఉంటుంది

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:02**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం జరిగబోయే నీట్ 2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 దీచీూ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు జిల్లా పరిధిలోని మొత్తం 03




పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు సింగరేణి ఉమెన్స్ కళాశాల కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాల లక్ష్మీదేవిపల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల పాత కలెక్టరేట్ ల లోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు మొదటిగా పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు

రెండవది సభలు సమావేశాలు ర్యాలీ లు ధర్నాలు నిషేధం

మూడవది పరీక్ష కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు

# మే 4, నుండి ప్రతి సోమవారం డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ జిల్లా,లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై జిల్లా స్థాయితో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయి (ఆర్డీఓ కార్యాలయాలలో) కూడా నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోనీ మహబూబాబాద్ డివిజన్ (మహబూబాబాద్ పట్టణం)



తొర్రూరు డివిజన్ (తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో) ఇకపైన ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగా మరియు ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అన్ని డివిజనల్ స్థాయి విభాగాల డివిజనల్ అధికారులు పాల్గొంటరని తెలిపారు.

కావున సంబంధిత డివిజన్, మండలల ప్రజలు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులను వారి సమీపంలో గల రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డీఓ ) కార్యాలయములలో కూడా సమర్పించ వచ్చునని మరియు తగు రసీదు ను పొందవచ్చునని కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సి సి రోడ్ల పనులను ప్రారంభించిన నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య





**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి జనసముద్రం న్యూస్, మే 02 మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా.**

నక్కలపల్లి గ్రామంలో అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు పడింది. హెచ్.ఎం.డి.ఎ నిధుల తో గ్రామంలో సి సి రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శ్రీ మంగళారం యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అని తెలిపారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేసిన రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి , చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పామేన భీమ్ భరత్ మరియు ఇతర ప్రభుత్వ పెద్దలకు సర్పంచ్ మంగళారం యాదయ్య , ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా, పెద్ద మొత్తంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం తమ అదృష్టమని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య , ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ , వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

# కాంగ్రెస్ హయాంలోనే ప్రజా సంక్షేమ

**•మంత్రి పొన్నం ప్రభాకర్**

**జన సముద్రం న్యూస్, కోహెడ మే, 2;(కోహెడ ప్రసాదరావు)**

కాంగ్రెస్ హయాంలోనే ప్రజాసంక్షేమము గ్రామీణ అభివృద్ధి గణనీయంగా జరుగుతుందని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీగార్డెన్స్ లో శనివారం ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీఓ చదివి వినిపించారు. నియోజకవర్గ స్థాయి చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలనుద్దేశించి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల ఐదు నెలల పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరియు రాష్ట్ర మంత్రుల సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. 250 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతులకు అందించామని, మరణించిన 679 మంది రైతు కుటుంబాలకు 49 కోట్ల 96 లక్షల రూపాయల రైతు బీమా అందించామని, 150 కోట్ల రూపాయలతో 3,515 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా కొన్ని ఇలా నిర్మాణాలు పూర్తిగా మరికొన్ని వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటివరకు 74 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు వివిధ దశలలో చెల్లించడం జరిగిందని తెలిపారు. 57,963 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 45 వేల మందికి పింఛను అందిస్తున్నామని పది సంవత్సరాలు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని త్వరలోనే కొత్తగా మరింత మందికి పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తగా 13000 మందికి రేషన్ కార్డులను మంజూరు చేసి వాటిలో నమోదైన 38 వేలమందికి మరియు పాత కార్డులలో 23 వేల మందిని అదనంగా చేర్చి మొత్తం 61 వేల మందికి ప్రతినెల 6 కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధిని కల్పించడమే కాకుండా పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి డబుల్ వెల్ఫేర్ ఎస్సీ



సభ్యులను ద్వారా రోడ్లను అభివృద్ధి చేశామని, కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం తన బాధ్యత అని భూ నిర్వాసితులకు త్వరలోనే పేమెంట్ చేసి కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. కోహెడ మండలం తంగేళ్లపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా జరుగుతుందని, హుస్నాబాద్ పట్టణంలో శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ గత ఏడాది ప్రారంభమైందని కాలేజీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, మెన్ కు, ఉమెన్ కు ప్రత్యేకంగా హాస్టల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ చెరువు, అర్బన్ పార్క్, పట్టణ సుందరికరణతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని, విద్యాభివృద్ధిలో భాగంగా ఏటిసి సెంటర్ నిర్మాణం, న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని, 250 పడకలతో ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని మెడికల్ కాలేజ్ కూడా సాంక్షన్ చేసుకొని పీజీ తో ప్రారంభిస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం 540 హోటల్లలో మరియు 250 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశామని వాటిని ఉపయోగించాలని సూచించారు. ఒంటిమామిడి లాగా హుస్నాబాద్ లో హోల్సేల్ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తామని, చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మిస్తామని, ముల్కనూరు, సైదాపూర్, ఎల్కతుర్తి బస్టాండ్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా హుస్నాబాద్ విద్యా, వైద్య, వ్యవసాయం, మౌలిక వసతులు దసరా అన్ని రకాలుగా అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దామని అన్నారు. ఉస్నాబాద్ లో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని, కోతుల బెడదని తగ్గించేందుకు ఆలోచన చేస్తున్నామని ఎలాంటి బెడద లేని ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ద్వారా త్రాగునీరు ఇతర వసతులు ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని హుస్నాబాద్ క్లీన్ అండ్ గ్రీన్ గా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు. భీమదేవరపల్లి మండలం వంగరలో నవోదయ విద్యాలయం స్థాపనకు ప్రయత్నం జరుగుతున్నాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చేస్తున్న కృషిని తెలియజేసి ప్రభుత్వ పథకాల అమల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో ఐదు అంచెలుగా నిర్వహిస్తున్నామని, 10 ప్రభుత్వ శాఖల థీమ్ లతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే జూన్ రెండవ తేదీన పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం పంపిణీ పథకం, జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజనం, దివ్యాంగ ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2 వీలర్ వాహనాల పంపిణీ, కుటుంబ బీమా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. రసాయనిక ఎరువులను వాడి పండించిన పంటల వలన మనుషులకు క్యాన్సర్ ఇతర రోగాలు వస్తున్నాయని ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలంటే రైతులు ఆర్గానిక్ వ్యవసాయం చేయాలని సూచించారు.

సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం అని జిల్లా ప్రజల రక్షణ మరియు శాంతిభద్రతల పర్యవేక్షణకు సురక్ష నేత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మూడు నెలల్లో అన్ని గ్రామాలు మరియు ముఖ్యమైన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు. ఎవరికి ఏలాంటి సమస్యలు వచ్చిన నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు 128 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజి చెక్కులను, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను, నేతన్న భీమా చెక్కులను పంపిణీ చేశారు. 109 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, మిషన్ వాత్సల్య పోస్టర్లను రిలీజ్ చేశారు. అంతకుముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన హోంగార్డ్ సురేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఉబ్బనపల్లి ప్రసాద్ మే 02**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండగానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళు లర్పించారు ఎల్లప్పుడూ చురుకుగా విదులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులను పరామర్శించి తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు



# నిరుపెద కూటుంబానికి ఆర్థిక సహాయం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమంగల్ మున్సిపల్ 13వార్డ్ లో తల్లోజు ఈశ్వరమ్మ రఘునయ్య రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగింది నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పుల్లారెడ్డి అనుష శ్రీశైలం 12 వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్ డిప్యూటీ సర్పంచ్ కోటీశ్వర్ మాజీ వార్డ్ మెంబర్ దశరథ సినియర్ నాయకులు రవి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు




# గుండెపోటుతో మరణించిన హోంగార్డ్ సురేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 2:**

కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండగానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళు లర్పించారు.ఎల్లప్పుడూ చురుకుగా విదులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.



# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికా కార్యాచరణను అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి,



**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రంన్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 2, 2026:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల నియోజకవర్గస్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడం జరుగుతుందని, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 వేల టన్నుల ధాన్యం నిల్వ చేసేందుకు గోదావరి అందుబాటులో ఉన్నాయని, బయట నుండి ధాన్యం రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ప్రజల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఈ పథకంలో అర్హులైన నిరుపేదలకు మాత్రమే పథకం వర్తించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా నిధుల నుండి 50 కోట్ల రూపాయలు, ప్రభుత్వం దాదాపు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసి పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అదనపు గదులు, భోజనశాల లతో పాటు విద్యార్థినులకు ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం 200 నుండి 300 మంది విద్యార్థులు చేరారని, జిల్లాకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కాగా అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే, ఆశ్రమ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు మంచిర్యాల పట్టణంలో నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ అభివృద్ధి ద్వారా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, కరకట్ట మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా ప్రజలతో పాటు సమీప ప్రాంతాల ప్రజల కొరకు మంచిర్యాల పట్టణంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు వైద్య చికిత్సల నిమిత్తం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్ళకుండా స్థానికంగా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీటితో పాటు వ్యవసాయ రంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. మనిషి చనిపోయిన తర్వాత అంత్యక్రియలకు నిరుపేదలకు ఇబ్బందులు పడకుండా మంచిర్యాల పట్టణంలో మహాప్రస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రణాళికాబద్ధంగా అత్యంత వేగవంతంగా పనులు పూర్తి చేసిన అధికారులు, ఇంజనీర్లు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 92 వేల రేషన్ కార్డులలోని దాదాపు 2 లక్షల 73 వేల మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 2, 2026:**






నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కలుపు మందులు, నకిలీ, నిషేధిత విత్తనాల నియంత్రణపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సాగు చేసే పంటల దిగుబడికి అవసరమైన మెలకువలను అందించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన, నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిషేధిత కలుపు మందుల వినియోగం, తత్ఫలితంగా కలిగే నష్టాలపై వివరించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు నియంత్రణపై టాస్క్ ఫోర్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, విత్తన, క్రిమిసంహారక విక్రయ డీలర్లు, దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, పంట సాగులో శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మాట్లాడుతూ నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, వినియోగం నియంత్రణపై సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. గత సంవత్సరం నకిలీ విత్తనాల లభ్యత ఆధారంగా నకిలీ విత్తనాలను నిల్వచేసే ప్రాంతాలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలను పుల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేస్తూ, గత పదేళ్లలో చేయని విధంగా రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి గరిష్టంగా 48 గంటల లోపే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడ సమస్య వచ్చినా అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. మూసి పరివాహక ప్రాంతం కావడంతో కొంతమేర తాలు సమస్య ఉన్నప్పటికీ, అధికారుల సమన్వయంతో దాన్ని సమర్థంగా అధిగమిస్తున్నామని చెప్పారు. ఎఫ్సీఐ మరియు సివిల్ సప్లైయిస్ శాఖలు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం జిల్లాలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి భువనగిరి నియోజకవర్గంలోనే నమోదవుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. రైతులు అధికంగా ఉత్పత్తి చేయడం వల్ల కొన్నిచోట్ల తాలు శాతం పెరగడంతో మిల్లర్లు కొంత



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 3-7 శాతం తాలు ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే తేమ శాతం తగ్గిపోవడం వల్ల రైతులకు నష్టం కలగకుండా వేగవంతమైన కొనుగోలు ప్రక్రియను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి తాలు సమస్యతో పాటు ఇతర సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని వివరించారు. లారీల కొరత సమస్యను కూడా త్వరితగతిన అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 22న హన్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే వచ్చి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నెల రోజులుగా కొనుగోలు జరగడం లేదని వ్యాఖ్యానించడం పూర్తిగా అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని గట్టిగా సూచించారు. సివిల్ సప్లై మంత్రి, జిల్లా అధికార యంత్రాంగం ప్రతీ క్షణం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి గింజకు న్యాయం జరుగేలా కృషి చేస్తున్నామని అన్నారు. అలాగే బీజేపీ పాలనపై విమర్శలు చేస్తూ, ఎన్నికలు పూర్తయ్యాక గ్యాస్ ధరలను రూ. 1000 వరకు పెంచిన చరిత్ర బీజేపీదేనని, వారి విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రైతులు, మధ్యతరగతి, పేద ప్రజలపై భారాన్ని మోపే విధానాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. విమర్శలు చేయడం కంటే ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని బీజేపీ నాయకులకు అనిల్ కుమార్ రెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, జిల్లా అధికారులు, ఇతర మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్స్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా -- నిరుద్యోగులకు శుభావకాశం

**జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య**

**ఎల్కతుర్తి మే 02 (జనసముద్రం)**

తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకుల కోసం ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు. ఈ ఉద్యోగ మేళా మే 5, 2026న ములుగు రోడ్‌లోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (ఎంసీసీ వరంగల్)లో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించబడుతుంది. హనుమకొండ జిల్లా మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన 18 సంవత్సరాల పైబడిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. ఈ మేళాలో ప్రైవేట్ సంస్థలు పాల్గొని సుమారు 25 ఉద్యోగాలను భర్తీ చేయనున్నాయి. ఎవర్గో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో కొరియర్ డెలివరీ ఉద్యోగాలకు 20 ఖాళీలు ఉండగా, మారుతి సుజుకి హనుమకొండలో నిజ విలువ మదింపుదారు మరియు డ్రైవింగ్ బోధకుడు పోస్టులకు అవకాశాలు ఉన్నాయి. కొరియర్ డెలివరీ ఉద్యోగాలకు కనీసం పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సొంత బైక్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ అవసరం. ఇతర పోస్టులకు డిగ్రీ, ఎంబీఏ అర్హతలు ఉండాలి. అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాలు పైబడిగా ఉండాలి. అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో మేళాకు హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం 7893394393 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈరోజు కీసరలోని కేబీఆర్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్నం మహేందర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ మరియు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై,లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.మేడిపల్లి మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మరియు కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి వారికి చెక్కులను అందజేశారు.ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం




ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) వెంకట నర్సింహా రెడ్డి,రెవెన్యూ సిబ్బంది మరియు పలు మండలాల అధ్యక్షులు,మున్సిపల్ చైర్మన్ లు, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వినూత్న కార్యక్రమం

**•దామెర లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల బృందం**

**ఎల్కతుర్తి మే 02 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శనివారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు నేరుగా రైతులను కలుసుకుని వ్యవసాయంలో అనుసరించాల్సిన ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అవసరమైన మేరకు మాత్రమే రసాయనాల






వినియోగం ద్వారా ప్రకృతిని సంరక్షించుకోవాలని తెలిపారు. అలాగే పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి వంగడాలను పండించి రైతులు ఆర్థికంగా లాభపడవచ్చని పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు చురుకుగా స్పందించి శాస్త్రవేత్తలు అందించిన సూచనలు, సాంకేతికతలను తమ వ్యవసాయంలో అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శకుంతల దేవి, గోపిక, ఏవో రాజకుమార్, పున్నం చందర్, గ్రామ సర్పంచ్ మంకని పద్మ, ఉపసర్పంచ్ మదే కుమారస్వామి, ఆయిల్ షెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభావతి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్ చిలువేరు

**•వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు బహూకరించిన సమ్మయ్య గౌడ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామం చంద్రుతండాకు చెందిన
బానోత్ కైక- బిక్ష(లేటు) ల కుమారుడు గణేష్ వివాహం వధువు స్రవంతితో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి



అక్షంతలు వేసి ఆశీర్వదించారు. లిఈ కార్యక్రమంలోలిసమ్మి గౌడ్ వెంట భూక్య శ్రీనివాస్ నాయక్,బానోత్ అశోక్ నాయక్,లకావత్ మనోజ్ కుమార్,మాలోత్ భాస్కర్,భానోత్ రాజు, గూగుల్ లింగా,భూక్య భాస్కర్, చంద్రుతండా యువత తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ పౌర్ణమి సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అవార్డ్స్- ఎక్సైజ్ జిల్లా ఎస్పీ రవికిరణ్. డాక్టర్ వివేక్.

**•బుద్ధుడు పూలే అంబేద్కర్ ఆలోచనతో ముందుకు వెళ్తాం హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ జిల్లా శనివారం నాడు హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో




నిర్వహించిన మహనీయుల జయంతి సందర్భంగా జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ అవార్డు ప్రధానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ ఎస్పి రవి కిరణ్. డిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్.జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్. లీగల్ అడ్వైజర్ బట్టు శ్రీనివాసు. టీం సభ్యులు కలిసి జెండా ఆవిష్కరణ అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం వివిధ సంఘ నాయకులు మాట్లాడడం జరిగింది అంతేకాకుండా గత కొద్ది సంవత్సరాలుగా సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తూ వెనకబడ్డ వర్గాల కోసం హక్కుల కోసం పోరాడుతున్న వివిధ సంఘ నాయకులకు కుల సంఘాలకు వారికి గుర్తించిన హ్యూమన్ రైట్స్ కొంతమందికి ఈ అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని మంగళ పెల్లి హుస్సేన్. తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయస్జేయూ జిల్లా అధ్యక్షులు చిర్రగొని ఉదయ్ ధీర్,బీసీ సంఘం ఎస్సీ సంఘం ఎస్టీ సంఘం. మైనార్టీ సంఘాలు. బొడ్డుపల్లి ఉపేందర్. గుగ్గిళ్ళ పిరయ్య. ఇనుగుర్తి సుధాకర్. పొన్నాల యుగేందర్. సిరిపురం వీరన్న. కుమారు. కొంద్ర ఎల్లయ్య. భీమా నాయక్.నదీమ్ ఖాన్ ఆలేటి రమేష్. బద్రి. నర్రా శ్రావణ్. గూగుల్తో కిషన్. దూపటి వినయ్. హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు వీరభద్రం. గండి మురళి. అంబాల సాయి. అశోకు. కాసాని మురళి. తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు::






**•జేఎన్టీహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బలరాం నాయక్**

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.02**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలువాటు పడి తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని జేఎన్టీహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బలరాం నాయక్ అన్నారు.

శనివారం పట్టణంలోని మహబూబాబాద్ జేఎన్టీహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదక దవ్యాల పై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సదస్సులో మహబూబాబాద్ టౌన్ సిఐ అంజలి, ఎస్సై గడ్డం ఉమ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల గురించి క్లుప్తంగా వీడియో మాధ్యమాల ద్వారా వివరించి వారికి అవగాహన కల్పించారు. అదే కాకుండా భవిష్యత్తులో ఎలా జీవనాన్ని కొనసాగించాలి పై చదువులకు ఎలా వెళ్లాలి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి ప్రతినిధి మొహమ్మద్ అఫ్రోజ్ మే 2 :**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షుడు డా. బూరం సంజీవ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర



శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, ఓంకారి శ్రీనివాస్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమార్, అమ్ముల ప్రవీణ్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాషా, పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## మహమ్మద్ అజీమ్ జన్మదిన సందర్భంగా అన్నదానం...

- సేవతో మానవత్వాన్ని చాటిన అజీమ్ జన్మదిన వేడుకలు
- పేదలు, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ -- "సేవే పరమో ధర్మం" సందేశంతో కార్యక్రమం



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 2 మహమ్మద్ అఫ్రోజ్ :**

మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మహమ్మద్ అజీమ్ టి యూ డబ్ల్యూ జె ఐజేయు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేదలు, నిరాశ్రయులు, భక్తులకు ఆహారం పంపిణీ చేస్తూ మహమ్మద్ అజీమ్ మానవత్వాన్ని చాటుకున్నారు. సేవే పరమో ధర్మం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పట్ల ఉన్న అభిమానంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షుడు డాక్టర్ బూరం సంజీవ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్, ఏశమేని గణేశ్, ముత్యాల రమేష్, సాజిద్, అబూజర్, పుల్ల శ్రీనివాస్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే,2,2026:**

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యాన్ని విక్రయించి, లాభాలు పొందాలని భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం, ఎంపీడీవో మధుసూదన్, అన్నారు, పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక



ప్రజాప్రతినిధులు తో కలసి శనివారం రోజున ప్రారంభించారు, ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భీమారం మండల వ్యాప్తంగా కొనుగోలు



కేంద్రాలు భీమారంలో మూడు, పోలంపల్లిలో ఒకటి, ఆరేపల్లి లో ఒకటి, బూరుపల్లిలో ఒకటి, నర్సింగాపూర్ లో ఒకటి, కాజిపల్లి లో రెండు కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచులు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో ప్రారంభించినట్టు తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనాల రమేష్, పోలంపల్లి ఉప సర్పంచ్ కె, నరేందర్, పొడేటి .రవి, మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, సిఏలు, వివో ఏలు, పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు మజ్జిగ పంపిణీ

**ఉపాధి హామీ కూలీలకు టవల్స్,మంచినీటి కొరకు వాటర్ బాటిల్స్ పంపిణి**
**---సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్**



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులకు 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా ఎండల నుండి రక్షణ కొరకు వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు మజ్జిగ పంపిణీ,ఉపాధి హామీ కూలీలకు టవల్స్,మంచినీటి కొరకు వాటర్ బాటిల్స్ అందజేసిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ,పాలకవర్గ సభ్యులు,అంకర్ల శ్రీనివాస్,దొనకొండ శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుశంగల్ దశరథ,గ్రామ రైతులు,ఉపాధి హామీ కూలీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఐటీడీప (పిఓ) ను మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన నాయకులు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 2, 2026:**
ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా బాధ్యతలు స్వీకరించిన మంద మకరంద, (ఐఏఎస్) ను గిరిజన సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను, అలాగే నాయక్ పోడు, తెగకు జరుగుతున్న, ఇబ్బందులపై, ఆదివాసి నాయకత్వం తెగ జనాభా లెక్కలు ప్రత్యేకంగా చేయించాలని, మద్ది రామచందర్ వర్ధంతికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఐటీడీఏ పిఓ,ను గిరిజన సంఘం నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న, భీమిని సంజీవ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రాయరావుపేట సర్పంచ్ బొర్ర రమేష్




**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి నివాసం వద్ద కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాయరావుపేట సర్పంచ్ బొర్ర రమేష్.ఈ కార్యక్రమంలో నాయకులు బొర్ర గండయ్య,గంగదారి శంకరయ్య,రొంపి నరసింహ రొంపి పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగలల్ రెడ్డి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆ తరువాత దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి లతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్



మరియు బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు మరియు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# విద్య వైద్యం ఫ్రీగా ఇవ్వకుంటే రాళ్లతో కొట్టండి

- మా నాన్న కేసీఆర్ ను తిట్టలేదు.. బీఆర్ఎస్ అధ్యక్షుడిని విమర్శించా
- వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించుతాం
- మీట్ ది ప్రెస్ లో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ మే 2 జన తెలంగాణ**
విద్య వైద్యం ఫ్రీగా ఇవ్వకుంటే రాళ్లతో కొట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తాము ఇచ్చిన పాంచజన్యంలో పేర్కొన్న ఐదు అంశాలను అమలు చేయకుంటే గన్ పార్క్ లోని అమరుల స్థూపం స్తంభానికి కట్టేసి కొట్టాలని సూచించారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్ట్ లు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానాలు చెప్పారు. తన తండ్రి కేసీఆర్ తో తనకు పంచాయితీ లేదని బీఆర్ఎస్ అధ్యక్షుడిగానే ఆయనను విమర్శించానని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన సరే తెలంగాణ ప్రజల కోసం తాను ముందుకే వెళ్తానన్నారు. తన టార్గెట్ సర్వోదయ తెలంగాణ సాధించటమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు ఎవరైతే విలనో...తనకు కూడా వాళ్లే విలన్ అని చెప్పారు. కేసీఆర్ ను రాజకీయ నేతగానే విమర్శించానని తండ్రిగా ఆయనతో ఎలాంటి సమస్య లేదని చెప్పారు.

### రాళ్లతో కొట్టండి

తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన పాంచజన్యం లోని ఐదు అంశాలు, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల విషయంలో తాను ఇచ్చిన మాట తప్పితే అమరవీరుల స్తూపం వద్ద స్తంభానికి కట్టేసి కొట్టాలని కల్వకుంట్ల కవిత తెలిపారు. అన్ని విషయాల్లో సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాతే హామీలు ఇచ్చానని చెప్పారు. గత 20 ఏళ్లుగా తనను చూస్తున్నారని ఇచ్చిన మాట, పట్టిన తోవను విడవకుండా ఉన్నానని అన్నారు. తెలంగాణలో విద్య, వైద్యం కోసమే ప్రజలు 60 శాతం డబ్బు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కచ్చితంగా సంకల్పం తీసుకుంటే ఇది సాధ్యమేనని చెప్పారు. ఆరోగ్య శ్రీ ప్రారంభినప్పుడు, విద్యార్థులకు ఫ్రీ మీల్స్ పెట్టినప్పుడు కూడా ఇది సాధ్యమా అంటూ చాలా ప్రశ్నలు వచ్చాయన్నారు. కానీ ఇప్పుడు వాటిని అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పాంచజన్యంలోని ఐదు అంశాలను అమలు చేయటంపై ఆర్థిక నిపుణులతో చర్చలు జరిపానని కవిత చెప్పారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో లక్ష కోట్ల రూపాయలను తమ ప్రాధాన్యత అంశాలకు ఖర్చు చేయవచ్చన్నారు. ఆ విధంగా చూస్తే చేయాలన్న సంకల్పం ఉంటే చాలు ఇదంతా సాధ్యమేనని స్పష్టం చేశారు. తల్లిలా తాను పరిణితి చెందుతానంటే చాలా మంది విమర్శలు చేశారని కవిత గుర్తు చేశారు. కానీ తల్లి మాదిరి లాలన లేని కారణంగానే ఇవ్వాళ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక తల్లి మాదిరిగా ఆలోచిస్తే మాత్రమే ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పం వస్తుందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వానికి అది చేతకావటం లేదన్నారు. వెయ్యి రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక తల్లి మాదిరి పాలన చేస్తామన్నారు.

### రాజకీయ నేత కేసీఆర్ పైనే నా విమర్శలు

ఇటీవల కేసీఆర్ పై కవిత చేసిన విమర్శలపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తన విమర్శలు కేవలం బీఆర్ఎస్ అధినేత, రాజకీయ నేత అయిన కేసీఆర్ పైనేనని చెప్పారు. తండ్రిగా ఆయనతో తనకు ఎలాంటి సమస్య లేదన్నారు. సిద్ధాంతపరమైన విబేధాలతోనే విమర్శలు చేశానని...రాజకీయ తప్పులపై భవిష్యత్ లోనూ విమర్శలు చేస్తానని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎంతో చేయాల్సి ఉన్నప్పటికీ కేసీఆర్ అది చేయలేకపోయారన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సరిగా వాడుకొని ఉంటే రైతుల చేతిలో రెండున్నర లక్షల కోట్లు ఉండేవని చెప్పారు. లక్షా 21 వేల కోట్లు కాళేశ్వరం, పాలమూరు కోసం ఖర్చు చేసి కేవలం లక్ష ఎకరాలకు




మాత్రమే నీళ్లు ఇచ్చారని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో పెట్టిన పరీక్షల్లో పదిసార్లు పేపర్ లీక్ అవటాన్ని ప్రస్తావించారు. కేటీఆర్ లాంటి తెలివైన ఐటీ మినిస్టర్ ఉండగా ఎందుకు పేపర్ లీకైందంటూ ప్రశ్నించారు. కేసీఆర్ చర్యల కారణంగా రెండు జనరేషన్లు నష్టపోయారన్నారు. లాస్ట్ ఆపర్చునిటీ కాస్ట్ అనే విషయంలో కేసీఆర్ చేసిన తప్పులను మాత్రమే ప్రశ్నించానని స్పష్టం చేశారు.

### పార్టీ పేరు విషయంలో వ్యూహం పాటించాం

తెలంగాణ రాష్ట్ర సేన అని ముందు ప్రకటించిన తర్వాత తెలంగాణ రక్షణ సేన గా పేరు మార్చుకోవటాన్ని జర్నలిస్టులు ప్రశ్నించారు. ఐతే తమ పార్టీ పేరు విషయంలో చాలా కుట్రలు జరిగాయని కవిత చెప్పారు. వాటిని గమనించిన తర్వాతే పార్టీ పేరు విషయంలో వ్యూహత్మకంగా వ్యవహరించామని అన్నారు. కావాలనే రకరకాల పేర్లను ప్రచారంలోకి తెచ్చామని చెప్పారు. ఐతే టీఆర్ఎస్ అనే పేరు రావటం మాత్రం సంతోషంగా ఉందన్నారు. టీఆర్ఎస్ తనకు రాసిపెట్టి ఉండటం దైవ సంకల్పమేనని భావిస్తున్నానన్నారు. టీఆర్ఎస్ ఏర్పడిన కొత్తలో కూడ బస్సు, నాగలి గుర్తు అంటూ చాలా గందరగోళం జరిగిందని చెప్పారు. పార్టీ ఏర్పాటు చేసే క్రమంలో సాంకేతిక అంశాలు చాలా ఉంటాయన్నారు. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు.

### విమర్శించే వాళ్లను పట్టించుకోం

కవిత పార్టీ ఏర్పాటును కాంగ్రెస్, బీజేపీ, సహా కేటీఆర్ తక్కువ చేసి మాట్లాడటంపై కవిత స్పందించారు. బీజేపీ నేతలు ముందు తెలంగాణకు మేలు చేసే పని చేయాలని సూచించారు. ఈ నెల 10 న రాష్ట్రానికి వస్తున్న మోడీని అడిగి పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా తేవాలని, తెలంగాణకు ప్రత్యేకంగా నిధులు తేవాలని చెప్పారు. అది చేయకుండా తనను విమర్శిస్తే ఏమొస్తుందని ప్రశ్నించారు. సామాజిక న్యాయానికి బద్ద విరోధి అయిన బీజేపీ, తెలంగాణకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీలు మాట్లాడే మాటలు పట్టించుకోనని చెప్పారు. ప్రజలకు మంచి చేసేందుకు పార్టీ పెట్టే ప్రయత్నం చేసేప్పుడు ఇలాంటి చాలా మాటలే వస్తాయన్నారు. అసలు ప్రజాస్వామ్యంలో పార్టీ ఉండటమే పవర్ అని చెప్పారు. పార్టీ అధికారంలోకి వస్తుందా లేదా అన్నది ఆ పార్టీ నడిపే వ్యక్తి సిన్సియారిటీని బట్టి ఉంటుందన్నారు. ఒక పార్టీ గురించి తక్కువ చేసి మాట్లాడుతున్న వాళ్లు వారి మాటలను ప్రజలు గమనిస్తారని గుర్తుంచుకోవాలని కేటీఆర్ ను ఉద్దేశించి వ్యాఖ్యనించారు. టీఆర్ఎస్ పెట్టినప్పుడు జెండా మోసే వాళ్లు కూడా లేరన్నారు. చిన్న పార్టీగా మొదలై వటవృక్షంలా టీడీపీ, బీఆర్ఎస్ లు ఎదిగాయని గుర్తుచేశారు. ఎవరెన్ని విమర్శలు చేసిన దాన్ని మేము మనసు మీదకు తీసుకోమని చెప్పారు. తెలంగాణ ప్రజల సమస్యలపై పోరాటమే తమ లక్ష్యమని చెప్పారు.

### తెలంగాణ కు విలన్ ఎవరో నాకు వాళ్లే విలన్

తన టార్గెట్ సర్వోదయ తెలంగాణ అని కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తనకు టార్గెట్ కాదన్నారు. తెలంగాణకు ఎవరు విలన్ ఉంటే తనకు వాళ్లే విలన్ అని చెప్పారు. తన పర్సనల్ అజెండాను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లనని స్పష్టం చేశారు. తాను ఎన్నో కష్టాలు పడ్డానని చెప్పారు. పర్సనల్ కష్టాలు, రాజకీయ కష్టాలు ఉన్నాయన్నారు. రాజకీయ కష్టాలను మాత్రమే ప్రజలకు చెబుతానని అన్నారు. తన వెనుక ఎవరు లేరని మరోసారి తేల్చిచెప్పారు. నిప్పుల నుంచి నడిచి వచ్చిన తనకు ప్రపంచాన్ని ఎదుర్కొనే శక్తి ఉందని తేల్చిచెప్పారు. ఎవరో తన వెనుక ఉండాల్సిన అవసరం లేదన్నారు. తన వెనుక తానే ఉన్నానని కవిత స్పష్టం చేశారు.

### పురుషుల కన్నా గొప్పగా నడుపుతాం

తమ పార్టీని పురుషులు నడిపే పార్టీ కన్నా గొప్పగా నడుపుతామని కవిత చెప్పారు. దేశంలో ఎంతో మంది మహిళలు సమర్థవంతంగా పరిపాలించారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో పార్టీని నడుపుతామన్నారు. తమ పార్టీలో కచ్చితంగా మహిళలకు ప్రాధాన్యం ఉంటుందని కవిత చెప్పారు. మహిళ బిల్లు పాసైన కాకపోయిన సరే తాము మాత్రం 33 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేసే ముందు కనీసం వివరణ అడగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటోన్న రోహిత్ రెడ్డి కి మాత్రం షోకాజ్ నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజా క్షేత్రంలో ఉండాలని భావించే తనకు బీజేపీ డీఎన్ఏ తో సరిపోలదన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేంది కాంగ్రెస్ అని చెప్పారు. అలాంటి పార్టీల్లో ఉండలేనని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయ్యాక ప్రజల మధ్యలో ఉండాలనే ఉద్దేశంతోనే పార్టీ పెట్టానని స్పష్టం చేశారు. అభివృద్ధి, సామాజిక న్యాయం జోడెద్దులుగా తాము ముందుకు వెళ్తామన్నారు.

### అన్ని రాష్ట్రాలకు ఈక్వల్ పవర్ ఉండాలి

తమ పార్టీ భావసారూప్యం గల పార్టీలతో ఫ్రీ పోల్స్ అలయెన్స్ పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తే అందుకు సిద్ధంగా ఉందన్నారు. ఐతే భావసారూప్యం లేని వారితో మాత్రం పొత్తులు పెట్టుకునేది లేదన్నారు. పోస్ట్ పోల్ అలయెన్స్ అవసరం ఉంటుందని భావించటం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు తమకు పూర్తి స్థాయిలో మెజార్టీ ఇస్తారని భావిస్తున్నానని కవిత చెప్పారు. ప్రస్తుతం తమ దృష్టి అంత కూడా తెలంగాణ రాజకీయాలపైనే ఉందన్నారు. జాతీయ అంశాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే స్పందిస్తామని చెప్పారు. డీలిమిటేషన్ విషయంలో తమకు స్పష్టమైన వైఖరి ఉందని చెప్పారు. అమెరికాలో సెనేట్ కు ఉన్న పవర్స్ మాదిరిగా రాష్ట్రాలకు పవర్ ఇవ్వాలన్నారు. అన్ని రాష్ట్రాలకు ఈక్వల్ ఓటింగ్ రైట్స్ ఉండాలన్నారు. ఈ విషయంలో డీటెయిల్ గా ప్రధాని మోడీకి లేఖను కూడా పంపుతున్నట్లు చెప్పారు.

### మాజీ మావోయిస్టులు పార్టీల్లో చేరాలి

సొంత ప్రజలను డైడ్ లైన్ పెట్టి చంపుతున్నది కేంద్ర ప్రభుత్వమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం చేపట్టిన దుర్మార్గాన్ని ముందుగా ఖండించింది తనేనని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు ఏదో ఒక పార్టీలో చేరాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన వారికి స్వాగతం పలుకుతుందన్నారు. ఇష్యూ బేస్డ్ గా పాదయాత్ర చేస్తామని చెప్పారు. జర్నలిస్టులు, మైనార్టీలు, బీసీ అన్ని వర్గాల కోసం పోరాటం చేస్తామని కవిత చెప్పారు.

### కొత్తదనాన్ని ప్రజలు ఆదరిస్తారు

ప్రజల కోసం ముందుకు వస్తున్న తమకు కచ్చితంగా ప్రజల ఆదరణ ఉంటుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. ఐతే తన నడవడిక, ఆచరణ చూశాక ప్రజలు తనను నమ్ముతారని తెలుసన్నారు. ఐతే గతంలో కొత్తదనాన్ని ఆహ్వానించిన చరిత్ర ఈ నేలకు ఉందన్నారు. కచ్చితంగా తమను కూడా ప్రజలు ఆదరిస్తారని నమ్మకం ఉందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక పాంచజన్యం పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ సుధాకర్ రెడ్డి మోడరేటర్ గా వ్యవహరించగా టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రాం నారాయణ పాల్గొన్నారు.

# ఢిల్లీ పాలనలో ఆప్ చెరగని ముద్ర!

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలోకి ఫిరాయించడం మూడు రకాల ప్రతిస్పందనలను పురిగొల్పింది. మొదటిది-- ఫిరాయింపుదారులపై ఏహ్యత. వారు సిగ్గూ శరమూ లేని అవకాశవాదులు అనే ఈసడింపు బాగా వ్యక్తమయింది. రెండోది-- ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను తప్పుపట్టడం. పార్టీలో సర్వాధినేతగా వెలిగిపోయేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే వ్యక్తిపూజను ప్రోత్సహిస్తున్నారని, తత్కారణంగా సమర్థులైన పలువురు నాయకులు ఆప్ నుంచి వెళ్లిపోవలసి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తాయి. మూడోది-- వివేచనాపరులైన హిందూత్వ వ్యతిరేకులు ఎవరూ అసలు ఆప్‌కు ఓటు వేయరనే అనే వాదనను ముందుకు తీసుకువచ్చింది. ఆప్ ఆవిర్భావానికి దారితీసిన అవినీతి నిర్మూలనా ఉద్యమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతుతోనే జరిగినందున ఆప్‌ను సమర్థించడమేమిటని ఆ వాదన చేస్తున్నవారు ప్రశ్నిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ పదే పదే తానూ హిందూ మతస్థుడినేనని బహిరంగంగా చాటుకోవడాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. మత వివక్షకు వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్‌బాగ్‌లో రోజుల తరబడి శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలకు.. కేజ్రీవాల్ సంఘీభావం తెలుపకపోవడాన్ని కూడా పలువురు ఆక్షేపించారు.ఈ విమర్శలు అన్నిటిలోనూ సమంజసత్వమున్నది, సందేహం లేదు. నైతిక విశ్వాసాలు, భావజాల నిబద్ధతతో కాకుండా ఆర్థిక ప్రలోభాలు, అవినీతి ఆరోపణలపై సంభావ్య దర్యాప్తులకు భయపడే ఈ ఫిరాయింపులు జరిగాయనేది స్పష్టం. ఆప్ విపత్కర పరిస్థితి ఈ వ్యాస రచయితకు ఒక విధమైన విచారాన్ని కలిగిస్తోంది. ఆలోచనాత్మకమైన విచారమది. ఆప్ తన పదమూడు సంవత్సరాలకు పైగా అస్తిత్వంలో భారత ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢం చేసే మేలు పనులు కొన్ని చేసింది. ఇది విస్మరించకూడని వాస్తవం.ఆప్‌ను ప్రశంసించేందుకు మరొక ప్రముఖ కారణం కూడా ఉన్నది. ఢిల్లీలో అధికారంలో ఉండగా పాలనా వ్యవహారాలలో ఆ పార్టీ ప్రభుత్వం అమలుపరచిన సంస్కరణలు. పాఠశాల విద్యలో ఆ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నేను ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. 2015లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాల విద్యారంగానికి నిధుల కేటాయింపును ఇతోధికంగా పెంచింది. ప్రభుత్వ పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరిచేందుకు పూనుకుంది. కొత్త పాఠశాలల నేర్పాటు చేసింది. ఉన్న పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించింది. తరగతి గదుల్లో బోధనా సదుపాయాలను నవీకరణ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహేతుకంగా మరిన్ని అధికారాలు కల్పించింది. వారు తమ విచక్షణ ప్రకారం వినియోగించేందుకు నిధులు సమకూర్చింది. విద్యాశాఖ అధికారులపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటును ప్రధానోపాధ్యాయులకు కల్పించింది.ప్రభుత్వ పాఠశాలలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తిని సమకూర్చడంతో పాటు అభ్యసన ఫలితాలు బాగా మెరుగుపడేలా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడమే ఆప్ ప్రభుత్వ విద్యా సంస్కరణల లక్ష్యం. 'బాల బాలికలందరికీ పఠనం, లేఖనం, అంకగణితంలో గట్టి పునాదులు నిర్మించడమే లక్ష్యంగా బోధనా కార్యక్రమాలను రూపొందించారని' యామినీ అయ్యర్ తన పరిశోధనా గ్రంథం »Lessons in State Capacity from Delhiμo Schools' లో రాశారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు బాలల అభ్యసన స్థాయిని బట్టి తరగతులను మూడు విధాలుగా పునర్వ్యవస్థీకరించారు.

## గుర్రంకొండ, రెడ్డి కోట సమీపంలోని బ్రిడ్జిపై నుంచి లోయలో పడ్డ గొర్రెల బొలెరో
## ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి మరో నలుగురికి తీవ్ర గాయాలు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 02 మే :**

అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కురబలకోట మండలం, అంగళ్లు గొర్రెల సంత నుంచి గొర్రెలను కొని కలకడ మండలం, పాపిరెడ్డిగారిపల్లికి తరలిస్తున్న బొలెరో వాహణం తంబళ్లపల్లి మండలంలోని రెడ్డి కోట సమీపంలో ఉన్న బ్రిడ్జి పై నుంచి లోయలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడి కక్కడే మృతి చెందగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని గుర్రంకొండ 108 సిబ్బంది బయ్యారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డీలు హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవం





**నెల్లూరు, మే 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కోటమిట్టలో వెలిసియున్న చెంచు లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో జరిగిన స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు.

ఈ పవిత్ర కార్యక్రమం చంద్రశేఖర్,అతని మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సాగింది

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హాజరై స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ మేయర్ తాసిన్ ఇంతియాజ్ కూడా పాల్గొన్నారు.

అనంతరం ఆలయ వేద పండితుల నుండి ఆశీర్వచనాలు స్వీకరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు

చంద్రశేఖర్, మిత్రబృందం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో చూపిన కృషి ప్రశంసనీయమైంది అని పట్టాభి రామ్ రెడ్డి కొనియాడారు

## అర్హులైన చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్



**నెల్లూరు, మే 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

చేనేత కళాకారుల కుటుంబాలకు మరియు పవర్-లూమ్ యూనిట్లకు ఉచిత విద్యుత్ హామీ నిలబెట్టుకొనే క్రమంలో ప్రభుత్వం తగు విధములైన చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఏప్రిల్ 1, 2026 నుంచి అర్హులైన చేనేత కళాకారుల కుటుంబాలకు 200 యూనిట్ల మేర మరియు పవర్-లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల మేర ప్రభుత్వం ఇది వరకే ఉత్తర్వులు ఇచ్చి ఉండటం విదితమే.

ఈ పథకం అమలుకు చేనేత మరియు జౌళి శాఖ, ఆంధ్రప్రదేశ్ మరియు ఎనర్జీ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో నేటివరకు సుమారు (50252) చేనేత కళాకారుల కుటుంబాలకు మరియు (6995) పవర్ లూమ్ యూనిట్లను అధికారికంగా గుర్తించి వారికి ఈ పథకం అమలును తొలి నెలలోనే సున్నా విద్యుత్ బిల్లులు పొందుటకు చర్యలు తీసుకోవడం జరిగినది. దీని ద్వారా నెలకు సుమారు రూ.720/- మరియు సంవత్సరానికి రూ.8,640/- వరకు చేనేత కళాకారుల కుటుంబాలకు మరియు రూ.1,800/- మరియు రూ.21,600/- వరకు పవర్ లూమ్ యూనిట్లకు లబ్ది చేకూరుతుంది అదే విధంగా శ్రీ పోట్టి శ్రీరాములు జిల్లాలో 2,969 మంది చే నేత కుటుంబాలు మరియు 5 పవర్ లూమ్ యూనిట్లు కలిగిన కుటుంబాలకు లబ్ది చేకూరనుంది .కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ పథకం అమలుకు నోచుకోవడం చేనేత కళాకారులు మరియు పవర్ లూమ్ యూనిట్ల వారు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలుపుతూ హర్ష్యం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా చేనేత మరియు జౌళి శాఖ ఆధికారి
శ్రీ పోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. తెలియజేశారు.

## దీపం పథకం ద్వారా అందించే సబ్సిడీ కొరకు నిధులు విడుదల

**నెల్లూరు, మే రెండు, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

దేశ వ్యాప్తంగా కేంద్రం గ్యాస్ (LPG) ధరలు పెంచుతున్న తరుణంలో, సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దీపం పథకం ద్వారా అందించే సబ్సిడీ కొరకు 950 కోట్ల నిధులు విడుదల

మైనారిటీ కార్పొరేషన్ 63.37 కోట్లు
బీసీ కార్పొరేషన్ నుండి 505 కోట్లు
సోషల్ వెల్ఫేర్ ( SC Corp) 178 .55 కోట్లు
ట్రైబల్ వెల్ఫేర్ ( ST Corp) 42.42 కోట్లు
జుటొా కార్పొరేషన్ నుండి 159.68 కోట్లు

## సిసి రోడ్డు, డ్రైనేజీపై అక్రమ పశువుల పాక..
## - పంచాయతీ సిబ్బంది తీరుపై స్థానికుల ఆగ్రహం



**తూర్పుగోదావరి/సీతానగరం/ మే 2/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం ఇనుగంటివారిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆక్రమణలు ఇబ్బందిగా మారాయి. ముఖ్యంగా కాలనీగేటు సమీపంలోని చర్చి వీధిలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు మరియు డ్రైనేజీపై కొందరు వ్యక్తులు పశువుల పాకను ఏర్పాటు చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన రోడ్డుపై అక్రమంగా పాక వేయడంతో, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా, డ్రైనేజీ వ్యవస్థపైనే ఈ పాకను నిర్మించడం వల్ల మురుగునీరు బయటకు వెళ్లే మార్గం మూసుకుపోయి, దుర్వాసన వస్తోందని వారు ఆరోపిస్తున్నారు. దీనివల్ల కాలనీలో అపరిశుభ్రత పెరిగి, ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. "పబ్లిక్ రోడ్డుపై పాక కడుతుంటే కనీసం అడ్డుకోని పంచాయతీ సిబ్బంది, ఆక్రమణదారులకు మద్దతు ఇస్తున్నారా?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా సౌకర్యార్థం నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీని ఆక్రమించి నిర్మించిన పశువుల పాకను తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వేసవి విజ్ఞాన తరగతుల్లో 'క్రాఫ్ట్ వర్క్' మరియు పుస్తక పఠనం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 2 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులు శనివారం గ్రంథ పాలకుడు టీ.అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని జి. కిరణ్మయి "రావి చెట్టు - మామిడి చెట్టు" కథను చదివి వినిపించగా, తోటి విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆలకించారు. పుస్తక పఠనంతో పాటు, కలర్ పేపర్లతో వివిధ రకాల బొమ్మలను తయారు చేసే 'క్రాఫ్ట్ వర్క్'లో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లను పంపిణీ చేసారు.

## అన్నమయ్య జిల్లాలో 'హైటెక్' నిఘా: ఆకాశం నుండి ఆకతాయిలపై డేగ కన్ను!
## రంగంలోకి శక్తి బృందాలు.. డ్రోన్ల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన.







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 02:**

జిల్లా ప్రజల భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు స్పష్టం చేశారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిఘా వ్యవస్థను సరికొత్త స్థాయికి తీసుకెళ్తూ 'విజిబుల్ పోలీసింగ్' ను ముమ్మరం చేశారు.

నేర నియంత్రణలో భాగంగా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను జోడించింది. మదనపల్లి, రాయచోటి పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పోలీసులు నిఘా పెట్టారు. నేల మీద పోలీసులు గస్తీ తిరుగుతుంటే, ఆకాశం నుండి డ్రోన్ కెమెరాలు ప్రతి కదలికను రికార్డు చేస్తున్నాయి. దీనివల్ల ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తినా వెంటనే కంట్రోల్ రూమ్ నుండి సిబ్బందిని అప్రమత్తం చేసే అవకాశం కలిగింది.

ముఖ్యంగా మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం 'శక్తి బృందాలు' క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తున్నాయి. కాలేజీలు, బస్టాండ్లు మరియు రద్దీగా ఉండే వ్యాపార సముదాయాల వద్ద ఈ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి.

ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే డ్రోన్ విజువల్స్ ఆధారంగా వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలనిఎస్పీ అధికారులను ఆదేశించారు.

పోలీసుల ఈ హైటెక్ నిఘా పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కళ్లెదుట కనిపిస్తూ, డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తుండటంతో సామాన్య ప్రజల్లో భద్రతా భావం పెరిగింది.

"జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే డ్రోన్ నిఘా ద్వారా తప్పించుకోవడం అసాధ్యం. అత్యవసర సమయంలో డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులను ఆశ్రయించండి."

## నెల్లూరులో మహానాడు నిర్వహించడం జిల్లా టీడీపీ కి అదృష్టం

**- పార్టీ ఆవిర్భావం అయ్యాక మొట్టమొదటిసారి నెల్లూరులో మహానాడు నిర్వహించే అవకాశం కల్పించారు**

**- అందరం కలిసికట్టుగా పనిచేసి మహానాడు విజయవంతం అయ్యేలా కృషి చేస్తాం**



**నెల్లూరు, మే 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరుజిల్లాజిల్లామంత్రులుఆనంరామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ,వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , కాకర్ల సురేష్,కావ్య కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభి, తదితరులతో కలిసి మహానాడు స్థల పరిశీలనకోవూరు జాతీయ రహదారి సమీపంలో ఇఫ్కో భూములు, రేగడి చెలిక వద్ద 110 ఎకరాల మరియు నెల్లూరు రూరల్ పరిధిలో జాతీయ రహదారి సాక్షి కార్యాలయం సమీపంలో స్థలాల పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడిన శాసన మండలి సభ్యులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్

ప్రతి ఏటా మే 28వ తేదీ స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి జన్మదినాన్ని పురస్కరించుకుని మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది శ్రీకాకుళం లో నిర్వహించాలని తలపెట్టినా తిరిగి నెల్లూరులో మహానాడు నిర్వహించాలని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించడం నెల్లూరు జిల్లా టిడిపికి అదృష్టం.

జిల్లా టిడిపి నేతలతో కలిసి కోవూరు , నెల్లూరు రూరల్నియోజకవర్గంలో స్థలాలను పరిశీలించాము. ఈ అంశాన్ని పార్టీ కేంద్ర కమిటీకి చేరవేసిన తర్వాత వారు కూడా మరోసారి పరిశీలన చేస్తారు.

అందరం సమష్టిగా కృషిచేసి మహానాడు విజయవంతానికి బాధ్యతగా పనిచేస్తాము.

## కార్యకర్త క్షేమమే ధ్యేయం... ఆటో డ్రైవర్ కు అండగా నిలిచిన ఎమ్మెల్యే వెంకట రాజు.

**జనసముద్రం న్యూస్ ,మే 2**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

నియోజకవర్గంలో ఆపదలో ఉన్న సామాన్యుడికి, కష్టాల్లో ఉన్న కార్యకర్తకు అండగా నిలవడంలో ఎమ్మెల్యే వెంకట రాజు ఎప్పుడూ ముందే ఉంటారని మరోసారి నిరూపితమైంది. ప్రమాదవశాత్తూ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ పెనుమాక సురేష్ను ఆయన శనివారం పరామర్శించి భరోసా ఇచ్చారు.

గోపాలపురం మండలం, గోపాలపురం టౌన్కు చెందిన 'జై ఫ్రెండ్స్ ఆటో సర్కిల్ అసోసియేషన్' సభ్యుడు, ఆటో డ్రైవర్ పెనుమాక సురేష్ గారు ఇటీవల ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే మానవత్వంతో స్పందించారు.



<u>ఆటో డ్రైవర్ సురేష్ ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.</u>

తన రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, సమయం కేటాయించి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు.

బెడ్పై ఉన్న సురేష్ను పరామర్శించి, ఆయనకు ధైర్యం చెప్పారు. "మేమంతా నీకు తోడుగా ఉన్నాం.. త్వరగా కోలుకుంటావు"అంటూ ఆత్మీయంగా పలకరించారు.

చికిత్స అందిస్తున్న వైద్యులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడారు. సురేష్ ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మెరుగైన వైద్యం అందాలని, చికిత్సలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు.

అంతేకాకుండా, వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి ద్వారా తగిన ఆర్థిక సహాయాన్ని అరేంజ్ చేస్తానని ప్రకటించారు. సురేష్ కుటుంబానికి ఏ కష్టం రాకుండా ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని మాట ఇచ్చారు.

సామాన్యుల పట్ల ఎమ్మెల్యే చూపుతున్న ఈ ప్రత్యేక శ్రద్ధ పట్ల ఆటో కార్మికులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్యాస్, పెట్రోల్ పెంపుపై సర్కార్ నిర్ణయం.... బడ్జెట్ తలకిందులు
## పెట్రోల్ ధరలు పెరిగే ఛాన్స్ ఉందన్న కేంద్రం.. పెట్రోల్పై లీటర్కు రూ.4-5, ఎల్పీజీపై రూ.40-50 పెంపు..?

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 2**

ఇప్పటికే ఎల్పీజీ ధరల భారీ పెంపుతో ప్రజలకు షాకిచ్చిన కేంద్రం త్వరలో మరో షాకివ్వబోతున్నట్లు సమాచారం. పెట్రో ధరల్ని కూడా కేంద్రం పెంచబోతున్నట్లు తెలుస్తోంది.

పెట్రోల్, డీజిల్ సహా గృహ సిలిండర్ల ధరలు కూడా పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, విశ్వసనీయ సమాచారం ప్రకారం ధరలు పెంచడం ఖాయంగా కనిపిస్తోంది.






తాజా అంచనా ప్రకారం పెట్రోల్, డీజిల్పై లీటర్కు రూ.4-5, గృహ ఎల్పీజీ సిలిండర్పై రూ.40-50 వరకు పెరిగే అవకాశం ఉంది. 2022 తర్వాత కేంద్రం ఒకేసారి ఈ స్థాయిలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచనుండటం ఇదే మొదటిసారి. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతున్నాయి. అనేక దేశాలు చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి. దీంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ధరలు పెంచడం అనివార్యం అని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. అయితే, ఇటీవలే ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెరిగే అవకాశం లేదని తెలిపింది.

కానీ, వాణిజ్య సిలిండర్పై ఏకంగా రూ.993 ధర పెంచింది. ఇప్పుడు పెట్రోల్ ధరల పెంపునకు సిద్ధమవుతోంది. పశ్చిమాసియా యుద్ధం కారణంగా చమురు ఉత్పత్తి తగ్గడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటం, బ్యారెల్ చమురు ధర భారీగా పెరగడం వల్ల దేశంలో ఇంధన ధరలు పెరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. ధరలు పెంచకపోతే కంపెనీలు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. అయితే, సబ్సిడీలు పెంచడం, పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారులపై కొంత భారం తగ్గే ఛాన్స్ ఉంది.

ఈ అంశంపై మరో 5-7 రోజుల్లో కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ధరలు ఇలాగే పెరిగితే, సాధారణ ప్రజలపై, వ్యాపార సంస్థలపై భారం పడుతుంది. మరోవైపు ప్రజా రవాణా, సరుకు రవాణాపై కూడా అధిక భారం తప్పదు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# అపిలేపల్లి పాఠశాలల్లో 53మందికి 35మంది ఉత్తీర్ణత.

-యర్రగుంటలో 87శాతం.
-అపిలేపల్లిలో 64శాతం.
-కుందుర్పిలో 67శాతం ఉత్తీర్ణత.



**కుందుర్పి, మే, 02,జనసముద్రం న్యూస్:**
మండలపరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 226.మార్చి నెలలో జరిగిన 10వ తరగతి విద్యార్థులు 53 మందికి 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని గురువారం ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బిసి తిమ్మప్ప పేర్కొన్నారు.. అందులో భాగంగా ముగ్గురు విద్యార్థులు అంకిత 547 మార్కులును
నిహారిక 502 మార్కులును భారతి 501 మార్కులును సాధించారు. అపిలేపల్లి పాఠశాలల్లో 64 శాతం, యర్రగుంట లో 87శాతం, కుందుర్పిలో 67 శాతం ఉత్తీర్ణత విజయం సాధించడం గొప్ప విశేషం. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి, సి,తిమ్మప్ప, పాఠశాల కమిటీ గ్రామ ప్రజలును అభినందనలు తెలిపారు .

# పొగాకు కొనుగోళ్లలో కూటమి సర్కార్ నిర్లక్ష్యం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 2 / జనసముద్రం న్యూస్ :**
జిల్లాలోని నల్లరేగడి నేలల్లో సాగు చేసిన పొగాకు కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతుల ఇబ్బందులపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రతి ఏటా మార్చి 15 నుంచి 30 లోపు ప్రారంభం కావాల్సిన వేలం ప్రక్రియ, మే మొదటి వారం గడుస్తున్నా ఇంకా మొదలు కాలేదన్నారు. సుమారు 50 రోజులుగా నిల్వలు అమ్ముడుపోక రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారు. నిల్వ ఉంచడం వల్ల పొగాకు నాణ్యత తగ్గి, తరుగు వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఎకరాకు సుమారు రూ. 2.50 లక్షల నుంచి రూ. 2.70 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు, బ్యాంకుల నుంచి తెచ్చిన రుణాల వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతుల ఇబ్బందులను గుర్తించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టి ఆదుకున్నామని రాజా గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పొగాకు కొనుగోళ్లను తక్షణమే ప్రారంభించాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే, రైతుల పక్షాన నిలబడి తీవ్రస్థాయిలో ఆందోళన చేపడతామని అన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



**నెల్లూరు, మే 02 : జనసముద్రము జిల్లా ప్రతినిధి**
నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025-2026 విద్యాసంవత్సరానికి గాను వసతి గృహాలలో ఉత్తమ ఫలితాలు సాధించి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అభినందిస్తూ శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేశారు.
అత్యధిక మార్కులు సాధించిన కావలి, ఉదయగిరి, పొదలకూరు పరిధిలోని విద్యార్థులైన ఏ. సంతోష్ (584), వి.వి. సూర్య ప్రణీత్ (574), సి హెచ్. వినీత (574), పి. ప్రవీణ్ కుమార్ (574), ఆకుల సంతోష్ (562), జే. నిరంజన్ (561), యం. సాయి శశాంక్ రెడ్డి (561), ట్. కార్తీక్ (558)లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయగా, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన వసతి గృహ సంక్షేమ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కుమార్ ను సన్మానిస్తున్న ఒంగోలు కలెక్టర్ రాజబాబు.



**పదో తరగతి విద్యార్థికి సన్మానం.**

**జన సముద్రం న్యూస్ మే 2 పుల్లలచెరువు.**
మండలంలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో పుల్లల చెరువు గ్రామానికి చెందిన తక్కెళ్ళ పవన్ కుమార్ ఉత్తమ ఫలితాలను సాధించి, ప్రథమ స్థానంలో నిలిచాడు. పుల్లలచెరువు పి. ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించాడు. మండలంలో ప్రథమ స్థానం పొందిన పవన్ కుమార్ ను ఒంగోలు కలెక్టర్ రాజబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, లు శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం వెంకట భాస్కర్, ఎం జె ఇందిరా ప్రసాద్, పాఠశాల సిబ్బంది ఎస్ కే జానీ బాషా, విద్యార్థి టీ పవన్ కుమార్, విద్యార్థి నాన్న టీ మూర్తి పాల్గొన్నారు.

# డా. కోడెల శివప్రసాద్ జయంతి సందర్భంగా వినమ్ర నివాళులు అర్పించిన నవులూరి శివారెడ్డి


నవులూరి శివారెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 2 :**
పల్నాడు జిల్లాలో ముందుగా గుర్తుకు వచ్చే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కోటప్పకొండ అభివృద్ధికి కర్తృత్వం వహించిన మహానుభావుడు కోడెల శివప్రసాద్ అని బసవతారకం హాస్పిటల్ ఛైర్మన్‌గా సేవలు అందిస్తూ, ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగిన గొప్ప నాయకుడని, టీడీపీ లో కీలక పదవులు అధిరోహించి, ఆ పదవులకు మరింత గౌరవం తీసుకొచ్చిన ఆదర్శ నాయకుడు డా. కోడెల శివప్రసాద్ అని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కొనియాడారు. కోడెల శివప్రసాద్ సేవలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమ, తరతరాలకు స్ఫూర్తి అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు నవులూరి శివారెడ్డి తెలిపారు.

# బలభద్రపురంలో భూగర్భ వారాహి అమ్మవారు, తూర్పుతిరుమల, ఆంధ్రాషిర్డీ సాయి దేవాలయాలును సందర్శించిన వైస్సార్సీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, మే:02**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భూగర్భ వారాహి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రముఖ వైస్సార్సీపీ నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి తీర్థాప్రసాదాలు స్వీకరించారు. కమిటీ వారు వారిని ఘనంగా సన్మానించారు.
తరువాత తూర్పు తిరుమలగా ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.
కమిటీ వారు ఘనంగా సన్మానించి సత్కరించారు. అక్కడ ఉన్న మరొక పుణ్య క్షేత్రం అయిన శ్రీ ఆంధ్రాషిర్డీ సాయినాధుని ఆలయాన్ని సందర్శించి బాబా వారిని దర్శించుకున్నారు. అక్కడ కమిటీ వారు కూడా ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి
మాట్లాడుతూ ఇన్ని గొప్ప పుణ్య క్షేత్రాలు ఉన్న ఈ గ్రామ ప్రజలు చాలా అదృష్టవంతులు అని . ఈ గ్రామం భవిష్యత్ లో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మామిడాడ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ యూత్ లీడర్ విజయ్ రెడ్డి దంపతులు మరియు బలభద్రపురం వైస్సార్సీపీ నాయకులు సబ్బేళ్ళ సుజాతా వీరరాఘవరెడ్డి(ఎంపిటిసి-1) కర్రి సత్యనారాయణ రెడ్డి( మాజీ సర్పంచ్),తేతలి శ్రీనివాసరెడ్డి(వైస్సార్సీపీనాయకులు)గుబ్బలఆలేఖ్యలాజర్( సాఫ్ మాజీ డైరెక్టర్),సత్తి సుబ్బారెడ్డి (కర్నానాసుబ్బారెడ్డి)నల్లమిల్లివెంకటకృష్ణారెడ్డి(పుషారెడ్డి), ఎల్ల బుచ్చిలింగం, ద్వారంపూడి చైతన్య బుల్లిస్వామి రెడ్డి,మామిడాడ వీరబాబు,పాల్గొన్నారు..

# పురాతన పుట్టినిల్లుకు మ్యూజియం కరువు



**కుందుర్పి మే, 2, జనసముద్రం న్యూస్ :**
అనంతపురం జిల్లాలోని కుందుర్పి గ్రామం ఒకప్పుడు విజయనగర సామ్రాజ్య కాలంలో వెలుగొందిన చారిత్రక కేంద్రం. కాలగర్భంలో కలిసిపోయినా, ఆ వైభవానికి సాక్ష్యాలుగా నేటికీ ఇక్కడ అనేక పురాతన ఆలయాలు, శిల్పాలు, శాసనాలు నిలిచివున్నాయి.
కుందుర్పి చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తరించి ఉన్న దేవాలయాలు ఈ గ్రామానికి "పురాతన ఆలయాల పుట్టినిల్లు" అనే ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. శిల్ప కళా నైపుణ్యం, శాసనాలపై చెక్కిన చరిత్ర, దేవాలయ నిర్మాణ శైలి ఆ కాలపు సాంస్కృతిక మహిమను ప్రతిబింబిస్తున్నాయి.

**ముఖ్య అంశాలు:**

- పరిరక్షణ అవసరం: ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కొంత పరిరక్షణ కొనసాగుతున్నప్పటికీ, కుందుర్పిలో ప్రత్యేక మ్యూజియం లేకపోవడం పెద్ద లోటుగా మారింది.
- నిర్లక్ష్యానికి గురవుతున్న సంపద: ఫలితంగా రాజుల కాలానికి చెందిన శాసనాలు, విగ్రహాలు, పురాతన అవశేషాలు నిర్లక్ష్యానికి గురై మట్టిలో కలిసిపోతున్నాయి.
- చరిత్రకారుల ఆందోళన: స్థానిక చరిత్రకారులు, పురావస్తు ప్రియులు ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఇలాంటి విలువైన చారిత్రక ఆధారాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే, కుందుర్పిలో మ్యూజియం అత్యవసరం" అని వారు పేర్కొంటున్నారు.
- ప్రభుత్వానికి విజ్ఞప్తి: కళ్యాణదుర్గం టీడీపీ కూటమి ప్రభుత్వ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కుందుర్పిలో కనుమరుగవుతున్న కళాసంపద పాడుకాకుండా పరిరక్షించడానికి మ్యూజియం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని చరిత్రకారులు, మేధావులు, జర్నలిస్టులు, పౌరులు కోరారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ, ప్రదర్శనశాలల అధికారులు స్పందించి జిల్లాలోనే అతి ప్రాచీన ఆలయాలు వెలసిన ఘన చరిత కలిగిన, వందలాది పురాతన దేవాలయాలకు పుట్టినిల్లుగా వెలుగొందిన కుందుర్పిలో మ్యూజియం నిర్మించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. లేకపోతే, ఒక గొప్ప చరిత్ర మౌనంగా మట్టిలో కలిసిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# నిబంధనల ఉల్లంఘన.. పలు బయో మందుల అమ్మకాలపై నిషేధం

## నిషేధిత బయోమందుల విలువ 4,41,823





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 2**
శ్రీ శివ శంకర్ ఫెర్టిలైజర్స్ నందు బయో స్టిములెంట్ మందులు విలువ రూ 4,41,823/- అమ్మకాలు నిలుపుదల చేయడమైనది.
ఈ రోజు 2.05.2026 వ తేదీన ఎమ్మిగనూరు లో ఉన్న శివశంకర్ ఫెర్టిలైజర్స్, గుడికల్ రోడ్డులో తనిఖీలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణంలో తనిఖీలు చేయడమైనది. ఈ క్రమంలో ప్రతి డీలరు కచ్చితంగా బయో స్టిములెంట్ మందులు విక్రయించే ముందు అన్నీ కూడా ఫామ్ A2
ఆథరైజేషన్ లెటర్ కమిషనర్ గారి నుండి వచ్చిన దుకాణదారుడు మాత్రమే రైతులకు విక్రయించాలి. అటువంటిది ఎలాంటి సోర్స్ లేకుండా రైతులకు విక్రయించడానికి వీల్లేదు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం మరియు అగ్రికల్చర్ కమిషన్ ఆదేశం ప్రకారం ప్రతి బయో స్టిములెంట్ కంపెనీ ఫామ్ A2 లో ఆథరైషన్ తీసుకోవాలి అలా తీసుకున్న తర్వాత ప్రతి డీలర్ కూడా ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్(ఫీజూ) ప్రకారం ఫెర్టిలైజర్ లైసెన్సులో ఫాం- ఓ ఇంక్లూడ్ చేసుకున్న తర్వాత మాత్రమే రైతులకు విక్రయించాలి. కావున మండలంలో ప్రతి డీలర్ దగ్గర ఉన్న బయోస్టిములెంట్లు అన్ని కూడా అమ్మకాలు నిలుపుదల చేయడమైనది.ఇందులో భాగంగా ఈరోజు శివశంకర్ ఫెర్టిలైజర్స్ గుడికల్ రోడ్ లో ఉన్న బయోమందులు మొత్తం విలువ రూ 4,41,823/-అమ్మకాలు నిలుపుదల చేయడమైనది. ఎమ్మిగనూరు మండలంలోని ప్రతి డీలర్ కూడా కచ్చితంగా ఇటువంటి కమిషనర్ ఇచ్చినటువంటి ఆథరైజేషన్ లెటర్ ఉంటేనే అమ్మకాలు చేయండి లేదంటే డీలర్లు అందరూ తక్షణమే అమ్మకాలు నిలుపుదల చేయాలని డీలర్లకు ఆదేశాలు జారి చేయడమైనది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల వ్యవసాయ అధికారి శివశంకర్

# సమిష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తాము -మంత్రి నారాయణ

- నెల్లూరులో తొలిసారి మహానాడు
- రంగంలోకి దిగిన టీడీపీ కీలక నేతలు
- 5 లక్షల మందితో బహిరంగసభ
- వేదిక కోసం మంత్రి నారాయణ ఆధ్వర్యంలో టీడీపీ బృందం అన్వేషణ
- 4 ప్రదేశాల్లో స్థల పరిశీలన పూర్తి





**నెల్లూరు, మే 2, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు. తెలుగుదేశం పార్టీ ఏడాదికోసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకొనే మహానాడుకు తొలిసారి నెల్లూరు జిల్లా వేదిక కాబోతోంది .ఈనెల 27 నుంచి 3 రోజుల పాటు జరగనున్న మహానాడు వేదిక ఎంపిక కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ,సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , టీడీపీ రాష్ట్రస్థాయి నేత జయరామిరెడ్డి, ముఖ్యనేతలతో కూడిన టీడీపీ బృందం శనివారం కోవూరు ,నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేసింది.కోవూరులో 2, నెల్లూరు రూరల్ ప్రాంతంలో 2 కలిపి మొత్తం 4 కీలక ప్రదేశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ పరిశీలించిన ప్రాంతాల నివేదికను సెంట్రల్ పార్టీ ఆఫీస్‌కు పంపుతామన్నారు.మరో 2 రోజుల్లో వేదికపై పూర్తి క్లారిటీ ఇస్తామని తెలిపారు.
మహానాడు కు సుమారు 5 లక్షల మంది ప్రతినిధులు,కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.సమన్వయం చేసుకొంటూ సమిష్టి కృషితో మహానాడు ను దిగ్విజయం చేస్తామన్నారు .ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడునుతెలుగుజాతిపండుగగా అభివర్ణించారు. జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా చేస్తామన్నారు.రాష్ట్ర అధికారప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూమహానాడునునెల్లూరులోనిర్వహించాలని నిర్ణయం తీసుకొన్న సీఎం చంద్రబాబు,యువనేత నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు .జిల్లాలో మొదటిసారిగా మహానాడు జరుగుతుండటం తమ అదృష్టమని వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యమంలో ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర ,సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .

# ఆక్వా రైతులకు ఎదురయ్యే వ్యాధుల గురించి అవగాహన సదస్సు

**నెల్లూరు, మే 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లాలోని ఆక్వా రైతులకు రొయ్యల సాగులో ఎదురయ్యే వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్ సంబంధిత వ్యాధులు మరియు టీపిడి(ట్రాన్స్లేట్ పోస్ట్ లెవెల్పై స్టేట్ ఇనిస్ట్యూట్ ఆఫ్షరీఫ్ టెక్నాలజీషిప్టు, కాకినాడ, ఎన్ ఎస్ పి ఎ డి ఎంఎంఎస్వై మరియు ఐ సి ఏ ఆర్ సిఐడిఏ చెన్నై సంయుక్త బృందం అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా రైతులు పాటించవలసిన ముందస్తు జాగ్రత్తలు, వ్యాధి నివారణ చర్యలు మరియు ఉత్తమ సాగు నిర్వహణ విధానాల గురించి వారికి విపులంగా వివరించారు.

ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీష్ టెక్నాలజీ షిప్టు , కాకినాడ ఎన్ ఎస్ పి ఎ డి పీఎంఎమ్మెస్ వై మరియు ఐ సి ఏ ఆర్ సిఐబీఏ చెన్నైసంస్థల సంయుక్త బృందం మత్స్యశాఖ కమిషనర్ మరియు ఐ సి ఏ ఆర్ సిఐడిఏ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు అనుమానిత చెరువులను సందర్శించింది. జిల్లాలోని పలు ప్రాంతాలలో చెరువుల్లో రొయ్యల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, టీపిడి వ్యాధి లక్షణాలు మరియు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. అనుమానిత చెరువుల నుండి రొయ్యల మరియు నీటి




నమూనాలను సేకరించారు.

నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట మరియు కోట మండలాలలోని చెరువులను సందర్శించి నమూనాలు సేకరించారు. అలాగే ఇందుకూరుపేట, టీపీ గూడూరు మరియు కోట మండలాల్లోని హ్యాచ్‌రీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సేకరించిన నమూనాలను విశ్లేషణ కోసం పంపించారు.

సందర్భంగా రైతులకు బయోసెక్యూరిటీ ప్రాముఖ్యత, నీటి మార్పిడి, చెరువు నిర్వహణ, చెరువు సిద్ధం, ఎండబెట్టడం వంటి అంశాలపై సూచనలు అందించారు. రొయ్యల సాగులో అనుసరించవలసిన ఉత్తమ నిర్వహణ విధానాలపై కరపత్రాలను పంపిణీ



చేశారు. హ్యాచ్‌రీ యాజమాన్యానికి పాటించవలసిన ప్రమాణాలు, సర్టిఫికేషన్ మరియు ట్రేసబిలిటీ అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులుడా. కె. శాంతి వారి మార్గదర్శకత్వంలో మత్స్య అభివృద్ధి అధికారులు, గ్రామ స్థాయి మత్స్య సహాయకులు, ఎస్ ఐ ఎఫ్ టి అధికారులు, ( ఎన్ ఎస్ సి పి ఏ డి) పీఎంఎంఎస్వై) మరియు ఐ సి ఏ ఆర్ – సిఐడిఏ ప్రతినిధులు పాల్గొన్నారు. సేకరించిన నమూనాల విశ్లేషణ ద్వారా వ్యాధులను గుర్తించి, రైతులకు తగిన మార్గదర్శకాలు అందించడం ద్వారా ఆక్వా రంగంలో సుస్థిర అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని అధికారులు తెలిపారు.

# రికార్డు స్థాయిలో 72 వేల ఉద్యమి సభ్యత్వాలను దాటిన నెల్లూరు జిల్లా

## జనసేన సాధకులను అభినందించిన MLC నాగబాబు

**నెల్లూరు, మే రెండు, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల గారు, పార్టీ పట్ల ఉన్న తన అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ గడిచిన కాలంలో తాను పాల్గొన్న 4000కు పైగా కార్యక్రమాలను సేకరించి పుస్తక రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలు, నిర్వహించిన పోరాటాలు, పార్టీ బలోపేతానికి చేసిన కృషిని వివరంగా అందించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ మాదాపూర్‌లో జరిగిన సమావేశంలో నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ సభ్యత్వాలను రికార్డు స్థాయిలో విస్తరించి 72,000కి పైగా సభ్యత్వాలు నమోదు చేసిన వారిలో 65% పైగా నమేదు సాధకులను,జిల్లా నాయకులను ఎపి టిడ్కో ఛైర్మన్ అజయ కుమార్ గారు MLC నాగబాబు గారికి ప్రత్యేకంగా వారి రికార్డు ను, వారి కార్యకలాపాల వివరాలను తెలియజేశారు.

**నాగబాబు మాట్లాడుతూ:**

అజయ్ గారి పర్యవేక్షణ లో గత రెండు సంవత్సరాల క్రితం 9 వేలుగా ఉన్న సభ్యత్వాన్ని మొదట 36 వేలకి, అక్కడి నుంచి 72 వేలకి తీసుకెళ్లడం గొప్ప విజయమని కొనియాడారు.



"నెల్లూరు జిల్లా జనసేన కార్యకర్తలు చూపించిన అంకితభావం, కృషి అభినందనీయం."

"సభ్యత్వం పెరగడం అంటే పార్టీపై ప్రజల నమ్మకం పెరగడమే."

"ఇకపై కమిటీలు, పార్టీ కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలి" అని సూచించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ..

జనసేన పార్టీపై తమ నిబద్ధతను, పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో రోడ్లు, కాల్వలు, భూమి ఆక్రమణలు వంటి అంశాలలో పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు

అధికారులతో పోరాడుతూ ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు

పార్టీ కార్యకర్తలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

చివరగా: "జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్ గారికి జీవితాంతం విధేయులమై పనిచేస్తాం" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో MLC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు గారు, జాతీయ మీడియా ప్రతినిధి & ఏపీటిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, నెల్లూరు జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ నక్కల శివ కిష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, బ్లూ బోర్డ్స్ సంస్థల యజమాని వేముల శివకృష్ణ,వీల్స్ ఆన్ ఐ ప్రతినిధి చిత్తూరు బాలాజీ , కార్ ట్వంటీ ఫోర్ ట్రావెల్స్ యజమాని కర్రెద్దుల అశోక్ నాయకులు జమీర్, చదలవాడ హరీష్ వారి సతీమణి మృదుల, జీవన్, చంద్రనీల్, మాభాష,అనిల్ రామారావు, వెంకట సుబ్బయ్య, జానీ, రాజేష్, చిన్న, ఇంద్ర, నయీం,,నరేష్, పప్పు సాయి, సురేష్,సురేంద్ర , పవన్,వీర మహిళలు రాధమ్మ, ప్రవళిక,నందిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వరికిపూడి శెల ప్రాజెక్టును ప్రారంభించాలని చేపడుతున్న దీక్షకు అనుమతులు ఇవ్వాలి

## పల్నాడు జిల్లా కలెక్టర్,ఎస్పీకి వినతి

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 2;**

వరికపుడిశెల ప్రాజెక్టు త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ వరికపుడిసెల జలసాధన సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ సెంటర్లో 3వ తేదీ నుండి 10 రోజులు రిలే నిరాహార దీక్ష చేయుటకు అనుమతి ఇవ్వాలని పల్నాడు జిల్లా ఎస్పీ, కలెక్టర్ కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి దుర్గి మాచర్ల కారంపూడి బొల్లాపల్లి పుల్లలచెరువు మండలాల నుండి సుమారు 20 మంది సభ్యులతో కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటున్నామని తెలియజేశారు. అదేవిధంగా మైక్ అనుమతులు ఇవ్వాలని కోరారు

**- రైతు ఆత్మహత్యలు:**

గత ప్రభుత్వములో 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న

వెల్దుర్తిమండలంలో 39 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా ఎక్కువ కౌలు రైతు భరోసా అందుకున్న మండలం వెల్దుర్తి అని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. ఇటీవల కాలంలో18 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారు. ఉగాది పండుగ తర్వాత ఒకే మండలంలో రెండు వారాల సమయంలో ముగ్గురు రైతులవెల్దుర్తి మండలంలో ఆత్మహత్య చేసుకున్నారు.




సుమారుగా కూటమి ప్రభుత్వ 20 నెలల కాలంలో రాష్ట్ర మొత్తం వెల్దుర్తి మండలంలోనే చేసుకున్నారు. విధంగా ఇటీవల కాలంలో 9 మంది రైతులు చేసుకున్నారు

**పల్నాడు పరిస్థితి :**

కృష్ణానదికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్నాడు పల్లెలు, గ్రామాలు, గిరిజన తండాలు త్రాగునీటికి నోచుకోక తల్లడిల్లుతున్నాయి.

భూగర్భ జలాలు అడుగంటిపోయి దాదాపు 1500 అడుగుల లోతులో బోర్లు వేసినా నీళ్లు పడటం లేదు. పంటను కాపాడుకోవాలనే ప్రయత్నంలో రైతులు బోర్లు మీద బోర్లు వేసి నీళ్లు పడక, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మరి కొందరు రైతులు, రైతు కూలీలు పొట్ట చేత పట్టుకొని వలసెల్లిపోతున్నారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే మరి కొద్ది సంవత్సరాల్లోనే ఈ ఎగువ పల్నాడు "ఎడారి" గా మారే పెను ప్రమాదం పొంచి ఉంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో 1 సంవత్సరంలోనే వరికపుడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. కనీసం 2 సంవత్సరాలలో పనులు మొదలు పెట్టమని కోరుతున్నామని తెలిపారు.

వెల్దుర్తి మండల రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోకుండా వచ్చి ధైర్యం చెప్పాలని కలెక్టర్ ను రైతులు వేడుకున్నారు. వరికపుడిసెల ప్రాజెక్టు జీవో నెంబర్ 104 ప్రకారం ఫేజ్–1 పనులు వెంటనే ప్రారంభించేల చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరమన్నారు . ఈ కార్యక్రమంలో వరికపుడిసెల జల సాధన సమితి అధ్యక్షులు బత్తుల వీరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి పల్నాడు శ్రీను,గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్,గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్,పిడియం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి,

జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు, వీరబ్రహ్మేంద్రతోపాటు పలువురూ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సూదులుకుంట వారి కల్యాణ మహోత్సవం

**జనసముద్రంన్యూస్, మే 2.అనంతపురం జిల్లా**

అనంతపురం జిల్లా తల్లి మడుగుల గ్రామానికి చెందిన సూదులకుంట వారి వివాహ మహోత్సవం ఘనంగాజరిగింది. సూదులకుంట రామాంజినమ్మ, మధుసూదన్,ఆశీస్సులతో పవన్ కుమార్ ఉమల వివాహ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అతి వైభవంగా నిర్వహించబడ్డాయి.

ఈ వివాహ వేడుకలు రెండు రోజుల పాటు ఆనందోత్సాహాలతో సాగాయి. మే 2, 2026 శనివారం సాయంత్రం జరిగిన రిసెప్షన్ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. అనంతరం మే 3, 2026 ఆదివారం ఉదయం శుభ ముహూర్తంలో వివాహ కార్యక్రమం సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు.

అనంతపురంలోని రామచంద్ర నగర్ ప్రాంతంలో ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో ఈ వేడుకలు జరిగాయి. వివాహానికిహాజరైన బంధువులు,రాజకీయ నాయకులు,స్నేహితులు,నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.

తెలుగు సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన ఈ వివాహం అందరినీ ఆకట్టుకుంది. కుటుంబ సభ్యులు అతిథులకు ఆతిథ్యం అందించి వేడుకను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. తెలుగు వివాహ ఆహ్వాన పత్రికలు సాధారణంగా కుటుంబ వివరాలు, ముహూర్త సమయం, కార్యక్రమ వివరాలతో పూర్తి సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయి కార్యక్రమానికి హాజరైన బంధువులకు శ్రేయోభిలాషులందరికీ నూతన వధూవరులు ధన్యవాదాలు తెలిపారు

# కొమెర దుర్గారావు చేతుల మీదుగా తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు పంపిణీ





**జనసముద్రంన్యూస్,మాచర్ల, మే 2 ;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 22వ వార్డులో కొలువుదీరిన శ్రీ గోదా, లక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతి నెల మొదటి శనివారం భక్తులకు అందించే తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూ ప్రసాదాన్ని మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్,మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, శ్రీ చెన్నకేశవ స్వామి బోర్డ్ ఛైర్మన్ కొమర అనంత రాములు, ఆలయ గౌరవ అధ్యక్షులు బత్తుల ఏడుకొండలు, అధ్యక్షులు ఉప్పుతోళ్ల కొట్టు శ్రీను, ఉపాధ్యక్షులు పెద్ద ఏడుకొండలు, కోశాధికారి భక్తుల శ్రీను (బాబు), సెక్రటరీ మచ్చ బ్రహ్మం, జాయింట్ సెక్రటరీ దేరంగుల చెన్నకేశవులు, కమిటీ సభ్యులు దేరంగుల కాశయ్య, మంజుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న పంగులూరి అంజయ్య

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 2 ;**

పల్నాడు జిల్లాలో మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని చింతపల్లి గ్రామంలో టీడీపీ బీసీ నాయకులు నిమ్మల వెంకటేశ్వర్లు అలియాస్ టకటకాలు నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారి గృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంరక్షణా ప్రాంతంలోని21 లోపు పూర్తి చేయాలిగ్రామాలకు అని జిల్లా కలెక్టర్ ఆదేశాలు




**జనసముద్రం, ఏలూరు, మే, 2 :**

పోలవరం ప్రాజెక్ట్ పరిధిలోని పాపికొండ వన్యప్రాణి సంరక్షణా ప్రాంతంలోని 21 గ్రామాలకు సంబంధించిన సర్వే పనులను ఆ గ్రామాలలోని నిర్వాసితులకు పునరావాస ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ శనివారం రాష్ట్ర సచివాలయం నుండి ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లు, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్లతో రాష్ట్ర సచివాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ పాపికొండ వన్యప్రాణి సంరక్షణా ప్రాంతంలోని 21 గ్రామాలకు సంబంధించిన సర్వే పనులను ఆ గ్రామాలలోని నిర్వాసితులకు పునరావాస ప్రణాళికను రూపొందించి వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు.

# విలేకరి లక్ష్మీనారాయణపై దాడి ఖండన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**జన సముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ మే 2**

దినపత్రిక విలేకరి లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని బహుజన్ సమాజ్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి పాల్పడిన గీతం కాలేజీ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బాధిత విలేకరి లక్ష్మీనారాయణకు తక్షణ రక్షణ కల్పించాలని కోరారు.

ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు కాసాని నాగరాజ్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను వెలుగులోకి తీసుకువస్తున్న విలేకరులకు సరైన రక్షణ లేకపోవడం ఆందోళనకరమని అన్నారు.

ఇటీవల ఆంధ్రజ్యోతి విలేకరి హత్య ఘటనను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం లక్ష్మీనారాయణపై జరిగిన దాడి కూడా అదే విధంగా మీడియాపై పెరుగుతున్న దాడులకు ఉదాహరణగా పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సమాజం తప్పుదారి పడుతుందని వారు హెచ్చరించారు.



విలేకరులు రాసిన వార్తలపై ఎవరికి అయినా అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, కానీ స్వయంగా యాజమాన్యం రౌడీలను ఉపయోగించి విలేకరి ఇంటికే వెళ్లి అతనిపై, అతని కుటుంబ సభ్యులపై దాడి చేయడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలను కూడా లాగిపారేయడం అత్యంత దుర్మార్గ చర్య అని తెలిపారు.

బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ప్రస్తుతం చలో ఆకువీడు కార్యక్రమంలో పాల్గొంటున్నందున, సోమవారం నుంచి ఈ ఘటనపై కార్యాచరణ ప్రారంభిస్తామని ప్రకటించారు.

# నేడే హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి.

**- మే నెల మూడవ తేదీ ఆదివారంభద్రాచలంలో నిర్వహిస్తున్న**
**- హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి.**

**జన సముద్రం న్యూస్ మే 2**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

హిందూ సమాజ ఐక్యతకోసం దివ్య క్షేత్రం భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో మే నెల 3వ తేదీ సాయంత్రం ఐదు 5 గంటలకు జరుగుతున్న హిందూ సమ్మేళనం మహాసభను జయప్రదం చేయండి. హిందూ సమాజ ఐక్యతకు మీ వంతు సహకారం అందించండని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ . కె. రామావఝుల తెలిపారు.

సర్వేజనా సుఖినోభవంతు అంటూ ఆకాంక్షించే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



# మనం దినపత్రిక జర్నలిస్ట్ లక్ష్మీనారాయణపై దాడి చేసిన వైనం.

- గీతం కాలేజీ యాజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని,
- వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.
- టైగర్ వన్నూరుస్వామి మాదిగ.
- ఎమ్మార్పీఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు.



**కుందుర్పి,మే,2జనసముద్రం న్యూస్ :**
నేటి సమాజంలో ఎన్నడు లేని విధంగా జర్నలిస్టుల పైన, పత్రిక విలేకరుల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు జరుగుతూనే ఉన్నాయి, నిత్యం సమాజంలో అవినీతి, అక్రమాలు వెలుగుతీస్తూ,,,నిజ నిజాలు నిర్భయంగా రాస్తూ,,, అసమానతలను వెలుగులోకి తీస్తూ, సమాజ హితం కోసం పనిచేస్తున్న విలేకరులకు, జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు, గీతం కాలేజీలో అవినీతి అక్రమాలు, నిజాలు నిర్భయంగా రాస్తున్నందుకే, గీతం కాలేజీ యాజమాన్యం వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ,,, సభ్య సమాజం తలదించుకునే విధంగా,,, ఇంటికి వెళ్లి జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ పైన, భార్య పిల్లల పైన దాడి చేసి,కొట్టి భయభ్రాంతులకు గురిచేసి, అవమానించడం చాలా దారుణమైన దుర్మార్గమైన చర్య అని, ఎమ్మార్పీఎస్ అనంతపురం శ్రీ సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీసుల అధికారులు వెంటనే గీతం కాలేజీ యాజమాన్యం పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడమైనది. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు గంగాద్రి మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు టి చందు మాదిగ, హిందూపురం పార్లమెంటు అధ్యక్షుడు శంకర్ మాదిగ, రామాంజనేయులు మాదిగ మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 2, 2026:**
ప్రభుత్వం విద్యా వ్యవస్థకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల భవిష్యత్తును ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ లతో కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో విద్యార్థుల సంఖ్య, సౌకర్యాల కల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలలో ప్రహరీ గోడ, త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం దాదాపు 1 వేయి మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బెంచీలు, విద్యుత్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరం మేరకు బోధనేతర సిబ్బంది ఉన్నారని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు సదుపాయాలతో



పాటు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆసక్తిగా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు మంచి వాతావరణం కల్పించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యావ్యవస్థలో పటిష్టం చేస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రైసింగ్ 2047 లో అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు.. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం జరిగిందని, ఉపాధ్యాయులుజవాబుదారీతనంతోవ్యవహరించాలని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ అభివృద్ధి కొరకు దాదాపు 100 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని, వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు



శాతాన్ని పెంపొందించాలని తెలిపారు.
మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకున్నప్పుడేఉత్తమఫలితాలు సాధించబడతాయని, కాగితాలపై లెక్కలు కాకుండా క్షేత్రస్థాయిలో పురోగతి సాధించాలని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నాణ్యత, అర్హత పరీక్షలను దాటుకొని ఉద్యోగం సాధిస్తారని, ఉపాధ్యాయులకు ఉన్న విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించి తీర్చిదిద్దాలని తెలిపారు. 2 వేల 500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పాఠశాల ద్వారా పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించి సమాజ వ్యవస్థను అభివృద్ధి చేయాలని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సరైన మార్గదర్శకాలు అందించి పాఠశాలల ఫలితాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో మహానాడు సందడి



- ఏర్పాట్లపై మంత్రులు ఆనం, ఫరూక్, నారాయణ కీలక సమీక్ష
- రంగంలోకి దిగిన హేమాహేమీలు..
- రాష్ట్రం గర్వించేలా మహానాడు విజయవంతానికి మంత్రులు, ఎమ్మెల్యేల మాస్టర్ ప్లాన్
- మంత్రుల హైలెవల్ మీటింగ్
- పక్కా ప్లాన్‌తో సిద్ధమైన నేతలు

**నెల్లూరు, మే 2, జనసముద్రం జిల్లా**
నెల్లూరులో నిర్వహించనున్న మహానాడు పై మంత్రులు, ఎమ్మెల్యేలు శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొని మహానాడు వేదిక ఖరారు, బహిరంగ సభ స్థలం, వాహనాల పార్కింగ్ మరియు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చే అతిథులకు, కార్యకర్తలకు కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై సుదీర్ఘంగా చర్చించారు. నెల్లూరు జిల్లా ఇచ్చే ఆతిథ్యం రాష్ట్రస్థాయిలో ఒక మైలురాయిగా నిలిచిపోయేలా, మహానాడును కళ్లు మిరుమిట్లు గొలిపే రీతిలో విజయవంతం చేసేందుకు నేతలందరూ సమన్వయంతో భారీ ప్రణాళికను సిద్ధం చేశారు.

# ఎల్కతుర్తి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు ఎస్సై నరసింహారావు




**ఎల్కతుర్తి, మే 02,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో కలిసి దండేపల్లి గ్రామ శివారులోని వాగు ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కందుగుల గ్రామానికి చెందిన కొత్వాల రాజుపై కేసు నమోదు చేశారు.అలాగే, కోతుల నడుమ గ్రామ పరిసరాల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మరో ట్రాక్టర్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో కోతుల నడుమ గ్రామానికి చెందిన గండికోట వెంకటయ్యపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు.ఈ దాడుల్లో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది అఖిల్ పాల్గొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram